ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి
శనివారం | 12 ఏప్రిల్, 2025 | పేజీలు :08

# అగౌరవ పరిచారంటూ బిసి సంఘాల నిరసన



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:** బిసి సంక్షేమ శాఖ ఆద్వర్యంలో మహాత్మా జ్యోతిబా పూలే 199వ జయంతిని పురస్కరించుకుని వేడుకలు నిర్వహించారు. కరీంనగర్‌లోని ఆయన విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన సభా కార్యక్రమం ఏర్పాటు చేశారు. ప్రజాప్రతినిధులు, కలెక్టర్, సిపి, అడిషనల్ కలెక్టర్, జిల్లా అధికారులు హాజరయ్యారు. కాగా వేదికపై సామాజిక వర్గాల వారీగా సముచిత గౌరవం ఇవ్వలేదంటూ బిసి సంఘ నేతలు సభావేదిక కింద బైఠాయించి రసాబాస చేశారు. అందులో బిసి సంక్షేమ సంఘం సీనియర్ నాయకులు కేశిపెద్ది శ్రీధర్ రాజు, కరీంనగర్ జిల్లా బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నాగుల కనకయ్య గౌడ్, ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ తదితరులున్నారు.

# మహనీయులకు ఆదర్శప్రాయులు పూలే దంపతులు



**ప్రజాపక్షం/ముధోల్:**మహనీయులకు ఆదర్శప్రాయులుగా నిలిచిన పూలే దంపతుల విగ్రహాల్ని ఆవిష్కరించడం ఎంతో గర్వించదగ్గ విషయమని ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావ్ పటేల్ అన్నారు. శుక్రవారం నియోజకవర్గ కేంద్రమైన ముధోల్ లోని పూలే చౌరస్తా వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన పూలే విగ్రహాలను ఆయన చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఈ విగ్రహాల ఏర్పాటుకు గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు.అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి కృషి చేసిన మహనీయులు విగ్రహాల ఆవిష్కరణ కార్యక్రమానికి హాజరైనందుకు తనకు ఎంతో సంతోషంగా ఉందని అ న్నారు. విద్యయే మానవ అభివృద్ధికి మూలమని తెలిపిన మహనీయులు పూలే దంపతులని వారి సేవలను కొనయాడారు.భారత సమాజాభివృద్ధికి పాటుపడిన మహనీయుల విగ్రహావిష్కరణ కా ర్యక్రమానికి తనను ఆహ్వానించిన ము ధోల్ విగ్రహా కమిటీ సభ్యులకు గ్రామస్తులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. గ్రామస్తులందరూ ఇలా ఐక్యంగా ఉంటూ గ్రామస్తులక ప్రత్యేక ధన్యవాదా లు తెలియజేశారు. గ్రామస్తులందరూ ఇ లా ఐక్యంగా ఉంటూ గ్రామాభివృద్ధికి పాటు పడాలని సూచించారు. అన్ని విధాలుగా ప్రజలకు అందుబాటులో ఉంటూ ఎల్లవేళలా సహాయ సహకారాలు అందించడానికి సిద్ధంగా ఉన్నామని భరోసానిచ్చారు. బైంసా ఏఎంసీ చైర్మన్ శిందే అనంద్రావు పటేల్,తహసీల్దార్ శ్రీకాంత్, ఎంపిడిఓ శివకుమార్,ఈఓ అన్వర్ అలీ,విగ్రహ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సత్య శోధకుడు.. సమాజ స్థాపకుడు



**ప్రజాపక్షం/గోదావరిఖని :** సామాజిక విప్లవకారుడు, బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతి, సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలేను నేటి సమాజం ఆదర్శంగా తీసుకొని పోరాడి హక్కులు సాధించుకోవాలని ఏఐటీయూసీ రామగుండం నగర కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అబ్దుల్‌కరీం, శనిగరపు చంద్రశేఖర్‌లు పిలుపునిచ్చారు. శుక్రవారం గోదావరిఖనిలో ఎఐటీయూసీ ఆధ్వర్యంలో పూలే జయంతి వేడుకలను నిర్వహించారు. మార్కండేయకాలనీ వద్ద పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జ్ఞాన సంపదను అందరికి అవకాశం ఇవ్వాలని, కుల వివక్షపై పోరాడాలని, సమాజంలో సగభాగం ఉన్న మహిళలు అభివృద్ధి చెందకుంటే సమాజం అభివృద్ధి చెందదని పూలే భావించినట్లు తెలిపారు. స్త్రీలు విద్యావంతులు కావాలని, ఇతరులకు ఆదర్శంగా ఉండాలని కోరుతూ బాలికలకు ప్రత్యేకంగా పాఠశాలను స్థాపించాడన్నారు. వితంతువుల పునర్వివాహాల కోసం ప్రజల్లో చైతన్యం తెచ్చాడన్నారు. సత్యశోధక సమాజాన్ని స్థాపించి ప్రతిఒక్కరూ సమాన స్వేచ్ఛ హక్కు కలిగి ఉండాలని దేశంలో సంస్కరణోద్యమాన్ని ప్రారంభించిన గొప్ప వ్యక్తి పూలే అని ఆయన సేవలను వారు కొనియాడారు.

# విద్య ప్రాముఖ్యతను చాటి చెప్పిన మహనీయులు...

## జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**ప్రజా పక్షం/పెద్దపల్లి ప్రతినిధి :** చదువు తోనే జీవితంలో మార్పు సాధ్యమని విద్య మ ప్రాముఖ్యతను చాటి చెప్పిన మహనీయులు మహాత్మా జ్యోతిబా పూలే అని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశం మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ మహాత్మ జ్యోతిబా పూలే 199వ జయంతి వేడుకల్లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అదనపు కలెక్టర్ డి.వేణు లతో కలిసి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి, జ్యోతిబా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గతంలో వర్ణ వ్యవస్థ, కుల వ్యవస్థ కారణంగా దళితులు, బడుగు బలహీన వర్గాల పట్ల తీవ్ర వివక్షతకు గురయ్యేవారని అన్నారు. 1827 లో మహిళలను సమానంగా చూడటం అనే ఆలోచన కూడా చాలా కష్టమని, అటువంటి పరిస్థితుల్లో మహిళల అభ్యున్నతి కోసం కృషి చేసిన మహనీయులు పూలే అని కలెక్టర్ అన్నారు. సామాజిక సమానత్వం సాధన కోసం జ్యోతి బా పూలే అప్పటి సమాజంలో పోరాటం చేశారని, ఆ స్ఫూర్తి మనమంతా తీసుకోవాలని, సామాజిక అసమానతలు దూరమయ్యేందుకు మన వంతు కృషి చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. బాలికల విద్యపై పూలే దంపతులు చిత్తశుద్ధితో పనిచేశారని, స్త్రీలు విద్యా వంతులు కావాలని ఆకాంక్షించారని తెలిపారు. అట్టడుగు బడుగు బలహీన వర్గాలకు మంచి విద్య అందించేందుకు ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన, యంగ్ ఇండియా సమీకృత విద్యాలయాల ఏర్పాటు, బీసీ స్టడీ సర్కిల్, ఎస్సి స్టడీ సర్కిల్ ద్వారా పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న యువతకు ఉచిత శిక్షణ అందించడం వంటి కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు.ఒక రాత్రిలో అనూహ్యమైన మార్పులు రానప్పటికి ప్రభుత్వ విద్యా వ్యవస్థలో నిదానంగా స్పష్టమైన మార్పు కనిపిస్తుందని, మెరుగైన విద్యాబోధన అందించేందుకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు. మహనీయుల జయంతి ఉత్సవాలలో వచ్చిన వక్తలు అడిగిన వివిధ అంశాలను అధికారులు సంపూర్ణంగా వివరించాలని, మహనీయుల ఆశయాల సాధన కోసం, సమాజంలోని వివిధ వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలను చివరి అర్హుల వరకు అందే విధంగా ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులు చిత్తశుద్ధితో కృషి చేయాలని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ అభివృద్ధి శాఖ అధికారి జే.రంగా రెడ్డి, కలెక్టరేట్ సి విభాగం పర్యవేక్షకులు ప్రకాశ్, జిల్లా టీఎన్జీవో అధ్యక్షులు బొంకూరి శంకర్, బీసీ సంక్షేమ సంఘం నాయకులు ఎన్. శంకర్, వివిధ ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు,ఉద్యోగులు, అన్ని వర్గాల ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# యువకార్మిక సదస్సు

# జయప్రదం చేయండి

## గుర్తింపు సంఘం ఎఐటియుసి నాయకులు



**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి :** సింగరేణిలో భవిష్యత్తు మనుగడ కోసం ఈ నెల 20 న గోదావరిఖని లో జరిగే సింగరేణి ఆర్జీ వన్ ఏరియా యువ కార్మిక సదస్సు లో యువ కార్మిక సోదర, సోదరీ మణులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని గుర్తింపు సంఘం ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, బ్రాంచి సహాయ కార్యదర్శి రంగు శ్రీను లు పేర్కొన్నారు. శుక్రవారం సింగరేణి ఆర్జీ వన్ ఏరియా లోని జిడికె 11వ ఇంక్లైన్ లో వారు కార్మికుల ను కలిసిన అనంతరం మాట్లాడుతూ సింగరేణి లో ఇంకో ఐదు సంవత్సరాల వరకు బొగ్గు నిల్వలు పూర్తి అయ్యే అవకాశం ఉందని, కొత్త గనులు రావడం లేదని, కొత్త గా సంస్థ లో చేరిన వారి భవిష్యత్తు ఉద్యోగ భద్రత కొనసాగడం ఇబ్బంది ఏర్పడే అవకాశం ఉందని, యువ కార్మికుల భవిష్యత్తు, సంస్థ మనుగడ కొనసాగాలంటే కొత్త గనులు రావాల్సిన అవసరం ఉందని, ఏఐటియుసి గుర్తింపు సంఘంగా గెలిచిన తరువాత కార్మికుల అనేక సమస్యల్ని యాజమాన్యం తో మాట్లాడి పరిష్కారం చేయడం జరిగిందని అన్నారు. సంస్థ పరిరక్షణ కోసం, కార్మికుల సంక్షేమం కోసం ఈ నెల 20 న గోదావరిఖని లో యువ కార్మికుల సదస్సు ఏర్పాటు చేయనైనదని, ఇట్టి సదస్సు కు సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి గౌరవ అధ్యక్షులు మరియు కొత్తగూడెం ఎమ్మెల్యే కామ్రేడ్ కూనంనేని సాంబశివరావు, యూనియన్ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ కొరిమి రాజ్ కుమార్ లు పాల్గొని భవిష్యత్తు పోరాట కార్యక్రమాల పై ప్రసంగిస్తారని వారు పేర్కొన్నారు. కనుక యువ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని ఇట్టి సదస్సు ను జయప్రదం చేయాలని వారు కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి ఉపాధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# ఎక్సైజ్ టాస్క్‌ఫోర్స్ దాడులు

## 2 లీటర్ల నాటుసారా, 200 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం



**ప్రజాపక్షం/శంకరపట్నం:**కరీంనగర్ ఎక్సైజ్ సూపరిండెంట్ పి.శ్రీనివాసరావు ఆదేశాల మేరకు కె.నాగేశ్వర రావు, టాస్క్‌ఫోర్స్, సిఐ ఆద్వర్యంలో శంకరపట్నం మండలం కల్వల గ్రామంలో దాడులు నిర్వహించగా శివరాత్రి మల్లయ్య అనే వ్యక్తి వద్ద 2 లీటర్ల నాటు సారా స్వాధీనం చేసుకున్నారు. నాటుసార తయారీ కొరకు ఉపయోగించే 200 లీటర్ల బెల్లం పానకం, తయారీ సామాగ్రిని స్వాధీన పర్చుకుని వాటన్నింటినీ ధ్వంసం చేసి అతనిపై కేసు నమోదు చేసినట్లు టాస్క్‌ఫోర్స్ సిఐ తెలిపారు. ఈ దాడులలో హెడ్ కానిస్టేబుల్ మోసిన్, కానిస్టేబుళ్లు కుమార్ యాదవ్, కమలాకర్, సంతోష్ సాయి, కాసింబి, కమలుద్దీన్ పాల్గొన్నారు.

# కాంట్రాక్టు కార్మికులకు పని వేళలు మార్చండి

ఎఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి అధ్యక్షుడు ఎం.ఎ.గౌస్




**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి :** సింగరేణి ఆర్జీ వన్ ఏరియా లో వివిధ విభాగాల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు వేసవి ఎండలు ఎక్కువగా ఉన్నందున పని వేళలు మార్చాలాని సింగరేణి ఆర్జీ వన్ యాజమాన్యం కు వినతి పత్రం ఇవ్వడం జరిగిందని సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఆర్జీ వన్ అధ్యక్షులు ఎం.ఎ.గౌస్ పేర్కొన్నారు. శుక్రవారం సింగరేణి సివిల్ డిపార్ట్మెంట్ అధికారుల కు వినతి పత్రం ఇచ్చిన అనంతరం కాంట్రాక్టు కార్మికుల తో ఆయన మాట్లాడుతూ గత కొద్ది రోజులుగా ఎండలు ఎక్కువగా ఉన్నందున కార్మికులు విధులు నిర్వహించే సమయంలో ఎండ వేడికి, వడ గాలులతో అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆయన పేర్కొన్నారు. యాజమాన్యం గతంలో వలే వేసవి కాలంలో కాంట్రాక్టు కార్మికులకు పని వేళలు ఉదయం 7 గంటలకు వచ్చే వారికి 6 గంటలకు, 8 గంటలకు వచ్చే వారికి 7 గంటలకు మార్చాలని అదేవిధంగా వారికి మజ్జిగ పాకేట్స్ మరియు తవల్స్ ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని, వేసవి లో వారి ఆరోగ్యాలను కాపాడే విధంగా యాజమాన్యం తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నాయకులు కోట వెంకన్న, హరిక్రిష్ణ, చారి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## జిడికె 11వ ఇంక్లైన్లో జ్యోతిరావు పూలే జయంతి




**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి :**జిడికె 11వ ఇంక్లైన్ లో సంఘ సంస్కర్త మరియు సామాజిక తత్వవేత్త జ్యోతి రావు పూలే జయంతి సందర్భంగా గనిపై యాజమాన్యం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, గని మేనేజర్ మల్లేశం, అధికారులు రవిందర్ రెడ్డి, ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి ఉపాధ్యక్షులు మాదన మహేష్, బ్రాంచి సహాయ కార్యదర్శి రంగు శ్రీను, ఆర్గనైజింగ్ కార్యదర్శి బోగ సతీష్ బాబు, బి.సి సంఘం నాయకులు కుమారస్వామి, ఏఐటియుసి గని పిట్ సెక్రటరీ నాయిని శంకర్ లు ఉన్నారు. గని ఏఐటియుసి సహాయ కార్యదర్శి గొడిశల నరేశ్, నాయకులు ఏవిఎస్ ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

## పాత్రికేయుడి కుటుంబానికి అండగా ఉంటాం..

**ప్రజాపక్షం / ధర్మపురి:** జగిత్యాల జిల్లా ధర్మపురి పట్టణ సీనియర్ పాత్రికేయులు నమస్తే తెలంగాణ దిన పత్రిక ధర్మపురి ఇంచార్జీ చిలుముల రాజేందర్ కుటుంబానికి అండగా ఉంటామని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. జర్నలిస్టు రాజేందర్ మాతృమూర్తి లక్ష్మి ఈ నెల 4న అనారోగ్యంతో మృతి చెందగా విషయం తెలు సుకున్న మాజీ మంత్రి ఈశ్వర్ శుక్రవారం రాజేందర్ స్వగ్రామమైన రామడుగు మండలం రుద్రారం వెళ్లి అయనను పరామర్శించి లక్ష్మి మృతిపట్ల ప్రగాఢన సానుభూతి తెలిపారు. చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు రామడుగు సింగిల్ విండో చైర్మన్ వీర్ల వెంకటేశ్వర్ రావు, పెగడపల్లి సింగిల్ విండో చైర్మన్ ఓరుగంటి రమణారావు, రామడుగు మండలం అధ్యక్షులు జితేందర్ రెడ్డి, ఉన్నారు.

## పోషణ పక్షంలో - రక్తహీనత చిరుధాన్యాలపై అవగాహన

**ప్రజాపక్షం/గొల్లపల్లి :** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని ,లక్ష్మీ పూర్ ,దమ్మన్నపేట ,అగ్గిమల్ల గ్రామాలలోని అంగన్వాడి కేంద్రాలలో సూపర్వైజర్ జానకి ఆధ్వర్యంలో శుక్రవారం పోషణ పక్షం లో భాగంగా రక్తహీనత చిరుధాన్యాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది . లక్ష్మీ పూర్ అంగన్వాడి కేంద్రాలలో పోషణ పక్వాడ కార్యక్రమానికి సూపర్వైజర్ జానకితో పాటు చైల్డ్ వెల్ఫేర్ అధికారి రవీందర్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. సూపర్వైజర్ జానకి మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు ,బాలింతలు తీసుకోవలసిన పోషకాహారం గురించి పిల్లలకు అందించాల్సిన పౌష్టికాహారం గురించి వివరించారు .తల్లులకు రక్తహీనత నివారణ ,రక్తహీనత వలన కలిగే నష్టాల గురించి అలాగే మిల్లెట్స్ ,మొలకెత్తిన విత్తనాలు ,గ్రామీణ ప్రాంతాలలో చిరుధాన్యాలు రాగులు ,సజ్జలు ,అర్కలు ,కొర్రలు గింజ ధాన్యాలు ప్రత్యక్ష ప్రదర్శన ద్వారా చూపించి తల్లులకు అవగాహన కల్పించనైనది .ముఖ్యంగా చిన్నపిల్లల్లో రక్తహీనత లేకుండా చూసుకోవలసిన బాధ్యత తల్లిదండ్రుల పైన ఉన్నదని కు ఆహారము ఆరోగ్యం పట్ల తీసుకోవలసిన జాగ్రత్తల గురించి బాల్యరంభ విద్య గురించి తల్లులకు అవగాహన కల్పించనైనది .ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ జానకి ,చైల్డ్ వెల్ఫేర్ అధికారి రవీందర్ ,పంచాయతీ కార్యదర్శి జీవన్ ,అంగన్వాడి టీచర్లు స్వప్న ,తిరుమల ,రజిత ,పద్మ ,ఆశా కార్యకర్తలు రాధ,లక్ష్మి పాల్గొన్నారు .

## కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ బిల్లును వెంటనే రద్దు చేయాలి

**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి :** కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ బిల్లును వెంటనే రద్దు చేయాలని ముస్లిం వ్యాపారులు స్వచ్ఛందంగా దుకాణాలను మూసి నిరసన తెలిపారు. కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో ఆమోదించిన వక్ఫ్ బిల్లుకు నిరసనగా శుక్రవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ముస్లిం లకు చెందిన బట్టల దుకాణలు, చెప్పుల దుకాణాలు, జనరల్ స్టోర్స్, పండ్ల దుకాణాలు, పూల దుకాణాలు, పంక్చర్ షాపులు, హోటల్లు,ఆటో స్టోర్స్, స్వచ్ఛందంగా తమ షాపులు మూసివేసి బందు నిర్వహించి తమ నిరసన ను తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముస్లిం సమాజానికి వ్యతిరేకంగా తీసుకువచ్చిన వక్ఫ్ బిల్లును కేంద్ర ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణానికి చెందిన పలువురు ముస్లిం వ్యాపారులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ సభకు దండు కట్టండి

మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్



**ప్రజాపక్షం / ధర్మపురి :** ఈ నెల 27న వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో నిర్వహించనున్న బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ రజతోత్సవ సభకు ధర్మపురి నియోజకవర్గం నుండి గులాబీ శ్రేణులంతా దండు కట్టాలని పార్టీ పాతికేళ్ల సభ కనివీని ఎరగని రీతిలో జయప్రదం చేయాలని మాజీ మంతిర కొప్పుల ఈశ్వర్ పిలుపునిచ్చారు. ధర్మపురి పట్టణంలో శుక్రవారం నియోజకవర్గ స్థాయి బిర్ఎస్ పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి ఈశ్వర్ హాజరయ్యా. ఈ సందర్భంగా ఈశ్వర్ మాట్లాడుతూ బిఆర్ఎస్(టిఆర్ఎస్) పార్టీ పుట్టి 24 ఏళ్లు పూర్తిచేసుకుని 25వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా పార్టీ అధినేత కేసిఆర్ పిలుపు మేరకు ఏప్రిల్ 27న నిర్వహించే పార్టీ రజతోత్సవ సభకు తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఏప్రిల్ 27న గ్రామ గ్రామానా గులాబీ జెండాలు రెపరెపలాడాలని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనకై ఉద్యమ పార్టీగా పరిచయమైన గులాబీ పార్టీ అనేక ఒడిదుడుకులు ఎదర్కొన్న విషయం అందరికి తెలిసిందేనని రానున్న రోజుల్లో పార్టీని మరింత బలోపేతం చేయడంపై చర్చించడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో పార్టీ జగిత్యాల జిల్లా అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, జెడ్పిమాజీ చైర్పర్సన్ దావా వసంత, డిసిఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి, ధర్మపురి ఏఎంసి మాజీ చైర్మన్ అయ్యోరి రాజేష్, మున్సిపల్ మాజీ చైర్మన్ సంగి సత్తెమ్మ, నాయకులు సౌళ్ల భీమయ్య, ఒడ్నాల మల్లేశం పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**ప్రజాపక్షం/ముత్తారం :** మండల కేంద్రంలోని 33 కేవీ ఫీడర్ మరమ్మతులలో భాగంగా 11 కేవీ ముత్తారం, ఖమ్మంపల్లి,అడవి శ్రీరాంపూర్ గ్రామాల్లోని సబ్ స్టేషన్ పరిధిలో శనివారం ఉదయం 9 గంటల నుంచి 12గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ట్రాన్స్కో ఏఈ సంతోష్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. మండల సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాల విద్యుత్ వినియోగదారులువిద్యుత్తుఅంతరాయానికిసహకరించాలనిట్రాన్స్కోఏఈ కోరారు.

## కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగాన్ని మార్చే ప్రయత్నం చేస్తుంది

కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎల్లా బాలు రెడ్డి

**ప్రజాపక్షం / ముస్తాబాద్ :** కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగాన్ని మార్చే ప్రయత్నం చేస్తుందని రాజ్యాంగ పరిరక్షణ ధ్యేయంగా యాత్ర కొనసాగిస్తున్నామని జై బాపు, జై భీం, జై సంవిధాన్ గ్రామ శాఖ అధ్యక్షుడు కొప్పు రమేష్ అన్నారు. శుక్రవారం ముస్తాబాద్ మండలంలోని చీకోడు నామాపూర్ గ్రామాల్లో జై బాపు, జై భీం, జై సంవిధాన్ అనే కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎల్లా బాల్ రెడ్డి ప్రారంభించారు. నామాపురం గ్రామ శాఖ అధ్యక్షుడు గన్నే భాను, సీనియర్ నాయకులు కొండం రాజిరెడ్డి, వెలుముల రామిరెడ్డి, గజ్జల రాజు, సీనియర్ నాయకులు కర్రెడ్ల కొండల్ రెడ్డి, మిరుదొడ్డి భాను, హరీష్ తదితరులు ఉన్నారు.

## వందల ఎకరాల్లో పంటలు నష్టపోతున్నా ఎమ్మెల్యేకు కనిపించడం లేదా?

రాగంపేటలో పంటపొలాలను పరిశీలించిన బిజెపి జిల్లా అధ్యక్షుడు కృష్ణారెడ్డి

**ప్రజాపక్షం/చొప్పదండి:** చొప్పదండి మండలం రాగంపేట గ్రామంలో సాగునీరు లేక చేతిక అందిన పంట రైతుల కళ్లుముందే నష్టపోయే దుస్థితి వచ్చిందని, వందల ఎకరాల్లో నేడు పంటలకు నష్టం వాటిల్లే పరిస్థితి వచ్చినా స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వానికి కనిపించడం లేదా? అని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి ప్రశ్నించారు. చొప్పదండి మండలం రాగంపేటలో నీళ్లు లేక పంట నష్టపోయిన ప్రాంతాలను, సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న ఇరిగేషన్ ప్రాంతాలను జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి స్థానిక బిజెపి శ్రేణులతో కలిసి పరిశీలించి మాట్లాడారు. ప్రధానంగా రాంగంపేట గ్రామానికి చెందిన రైతుల వ్యవసాయ భూములు ఎల్లంపల్లి పైప్లైన్ స్లోయిస్ ద్వారా 200 ఎకరాలకు , శనగకుంట, పుల్లయ్యకుంట వంటి కుంటలు నింపడం ద్వారా దాదాపు 550 ఎకరాల భూమికి సాగునీళ్లు వినియోగమయ్యే పరిస్థితి ఉందన్నారు. గత రెండేళ్ల నుంచి సాగునీటి కష్టాలు తీర్చాలని రాగంపేట గ్రామానికి చెందిన బిజెపి నేత, ఎంపిటిసి సింగిరెడ్డి కృష్ణారెడ్డి మండల పరిషత్ సమావేశంలో ప్రస్తావించినా, స్థానిక ఎమ్మెల్యేకు విన్నవించినా నేటికీ ఎలాంటి చర్యలు చేపట్టకపోవడం దారుణమన్నారు. ఎల్లంపల్లికి సంబంధించిన గేట్వాల్వ్ రిపేర్ చేయించడానికి నేటికీ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో చేతికి అంది వచ్చిన పంటను రక్షించుకోలేక రైతులు రోడ్డున పడే పరిస్థితి వచ్చిందన్నారు. 30 ఎకరాల వరకు బీడు భూములుగా మారిపోయాయని, మరో ముప్పై ఎకరాలలో నీరందక పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయన్నారు. మిగిలిన పొలాలు బావులలో నీరు సరిపోక 50 శాతం దిగుబడి వచ్చే పరిస్థితి లేదన్నారు. 500 ఎకరాల పంట నష్టమే కాకుండా మంచినీటి బావిలో నీటి మట్టం పూర్తిగా తగ్గిపోయిందని, వేసవిలో తాగునీటికి గడ్డుకాలం ఎదురయ్యే దుస్థితి వచ్చిందన్నారు. వెంటనే స్థానిక ఎమ్మెల్యే రైతులను ఆదుకోవడానికి తగిన చర్యలు తీసుకోవాలని, నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. బిజెపి మండల అధ్యక్షుడు మొగిలి మహేష్ ఆద్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు , మాజీ ఎంపిటిసి సింగిరెడ్డి కృష్ణారడ్డి, అసెంబ్లీ కన్వీనర్ పెరుక శ్రావణ్ కుమార్, ఆడిచర్ల రాజు, మొగిలి సారయ్య, తోట కోటేష్, కిట్టుగౌడ్, సుదర్శన్ రెడ్డి, భూమిరెడ్డి, మహేష్, వెంకటేష్, రవి, గంగరాజు, మునీందర్, రాములు, తిరుపతి, రాజయ్య, కనుకయ్య, కొమురయ్య తదితరులున్నారు.

## ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి పనులు చేపట్టాలి

**ప్రజాపక్షం/గోదావరిఖని :** రామగుండం నియోజకవర్గంలో అభివృద్ధి పనులను ప్రణాళికబద్ధంగా చేపట్టాలని, పనులను వేగవంతం చేయాలని రామగుండం ఎమ్మెల్యే మక్కన్సింగ్ అన్నారు. శుక్రవారం గోదావరిఖనిలోని క్యాంపు కార్యాలయంలో నగరపాలక, నీటిపారుదలతోపాటు ఇతర శాఖల అధికారులతో అభివృద్ధి పనుల పురోగతిని సమీక్షించారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించాలన్నారు. తాగునీటి సరఫరాలో ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. మురుగునీటి కాలువల అభివృద్ధి వంటి వాటిపై దృష్టి పెట్టాలన్నారు. రైతులకు ఇబ్బందుల్లేకుండా నీటిపారుదల పనులు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో ఎస్టిపి అధికారులు, నగరపాలక ఇంజినీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

## అంజన్న జయంతి ఉత్సవాలు

**ప్రజాపక్షం/మల్యాల:**జగిత్యాల జిల్లా మల్యాల మండం ముత్యంపేట పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయంలో శుక్రవారం చిన్న హనుమాన్ జయంతి ఉత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. శుక్రవారం ఉదయం 4:30 గంటలకు ఆలయ అర్చకులు స్వామి వారిని ప్రత్యేకంగా అలంకరించి అభిషేకాలు, పూజలు చేశారు. గురువారం సాయంత్రం నుండే అధిక సంఖ్యలో దీక్ష పరులు కాలినడకన ఆలయానికి చేరుకున్నారు. మాల విరమణకు పెద్ద సంఖ్యలో భక్తులు రద్దీ ఏర్పడింది. దీక్ష పరులతో ఆలయ పరిసరాలు కాషాయమయంగా మారా యి. ఆర్జిత సేవలు వాహన పూజలు అధికారులు రద్దు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్రం నలుమూలాల నుండి కాకుండా వివిధ రాష్ట్రాల నుండి దీక్షపరులు ఇరుముడ్లతో కొండగట్టు చేరుకొని తాము స్వీకరించిన దీక్షలను స్వామి సన్నిధిలో విరమిస్తారు.

## సింగరేణి స్కూల్లో పాలిసెట్ ఫ్రీ కోచింగ్

**ప్రజాపక్షం/గోదావరిఖని :** గోదావరిఖనిలోని సింగరేణి హైస్కూల్ సెక్టార్2లో పాలిసెట్ ఫ్రీ కోచింగ్ కార్యక్రమాన్ని సింగరేణి ఆర్జీ1 జీఎం డి.లలిత్కుమార్ శుక్రవారం ప్రారంభించారు. సింగరేణి యాజమాన్యం, ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచితంగా ఈ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ డి.కిరణ్బాబు, ప్రధానోపాధ్యాయులు బి.శ్రీనివాస్, ఉపాధ్యాయునిలు స్వర్ణలత, రాధిక, సుజాత, శ్రీలత, రేష్మ, తిరుమల తదితరులు పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి జ్యోతిరావు ఫూలే









**ప్రజాపక్షం/జగిత్యాటౌన్:** మన సమాజానికి పునాది రాయిగా నిలిచిన అణగారిన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన మహాత్మా జ్యోతిరావుపులేలకు భారతరత్న ఇవ్వాలని ఎంఎల్సీ ఎల్ రమణ, మాజీ మంత్రి టి, జీవన్‌రెడ్డి, మాజీ జైడ్పీ చైర్మన్ దావ వసంతలు కేంద్ర ప్రభుత్వం ను కోరారు. శుక్రవారం జిల్లా బీసీ సంఘాల ఆధ్వర్యంలో పూలే పార్కులో మహాత్మాజ్యోతిరావుపూలే 199వ జయంతి వేడుకలు ఘనం గా నిర్వహించారు. జ్యోతిరావుపూలే, సావిత్రిభాయి పూ లే విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ స్పందన, రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీ నారాయణ, రాష్ట్ర నేత మానాల కిషన్, బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు బ్రహ్మాండ బేరి నరేష్, బీసీ సంఘాల మహిళ జిల్లా అధ్యక్షురాల్లు కస్తూరి శ్రీమంజలి, గంగం జలజ, సింగం పద్మ, బైరి రాధ, ములస్థం శిప్రసాద్, జాజాల రమేష్, పి.హన్మాంత్‌రెడ్డి, కొక్కు గంగాధర్, ముఖేష్ ఖన్నా, చింతల గంగాధర్, తిరుపురం రాంచందర్, పెండెం చిన్న గంగాధర్, సంజయ్ స్మామాట్, రాపర్తి రవి, అశోక్‌రావు, వెల్ముల ప్రకాష్‌కుమార్, పుప్పాల నర్సింగరావు, దుమాల రాజ్‌కుమార్, జిల్లా డివిజన్ వివిధ మండలాల బీసీ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

**కోరుట్ల:** కోరుట్ల పట్టణంలోని సి ప్రభాకర స్మారక గ్రంధాల య కమిటీ ఆధ్వర్యంలో మహాత్మాజ్యోతిరావుపూలే జయంతి సందర్బంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. బీసీ సంఘం రాష్ట్ర నేతలు రుద్ర శ్రీనివాస్, గడ్డం మధు, జిల్లా ధనుంజయ్, గ్రంథాలయ కమిటీ నాయకులు చెన్న విశ్వనాథం, రాస భూమయ్య, ఎండీ మౌలానా, రాచకొండ పెద్ద దేవయ్య, సుతారి రాములు, భూపెల్లి నగేష్, అందే వంశీకృష్ణ , సమీర్ తదితరులు పాల్గొన్నారు.

**జగిత్యాల ప్రతినిధి :** దేశంలో కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడిన మహాత్మా జ్యోతిరావు పూలే చేసిన సేవలు మరువలేనివని జగిత్యాల తాజా మాజీ మున్సిపల్ చైర్పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మ ణ్ అన్నారు. శుక్రవారం మహాత్మా జ్యోతిబా పూలే జయంతి సందర్భంగా పత్రిక ప్రకటన రూపంలో ఘన నివాళులు తెలిపారు.

**ఎల్లారెడ్డిపేట:**మండల కేంద్రంలో మహాత్మజ్యోతిరావుపూలే జయంతి సందర్భంగా అధికారికంగా ఘన నివాళులు అర్పించారు. శుక్రవారం అన్ని కార్యాలయలలో జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.అల్మాస్‌పూర్ గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాద్యాయులు హన్మాండ్లు అద్వర్యంలో నిర్వహించారు. రాజన్నసిరిసిల్లా మహాజన సోషలిస్టు పార్టీ అద్యక్షులు కానపురం లక్ష్మ న్‌మాదిగా పూలే చిత్రపటానికి నివాళులర్పించారు.తాజమాజి జడ్పీటీసీ కార్యాల యం వద్ద బీఆర్ఎస్ నాయకులు నివాళులు తెలిపారు.సింగిల్విండో అద్యక్షులు గుండారపు కృష్ణారెడ్డి, గుల్లపల్లి నర్సింహరెడ్డి, జబ్బార్, ఎస్టీ సేల్ సీత్యానాయక్, సింగారం దేవరాజు,నాగరాజు, ప్రమోద్ ,అల్లంశ్రీకాంత్,రాముయాదవ్,ఉన్నారు.

**వేములవాడ టౌన్:** భారత సామాజిక సేవకుడు, మేధావి, కుల వ్యతిరేక సామాజిక సంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే 198 వ, జయంతి సందర్భంగా వేములవాడ మున్సిపాలిటీ పరిధిలోని న్యూ అర్బన్ కాలనీ ప్రాథమిక పాఠశాలలో పూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఉపాధ్యాయులు దుర్శేటి లక్ష్మీ నారాయణ, అంగన్వాడి ఉపాధ్యాయురాలు లిక్కిడి మంజుల, పులి శారద మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

**కరీంనగర్ ప్రతినిధి:**మహాత్మాజ్యోతిబా పూలే జయంతిని పురస్కరించుకుని బిసి సంక్షేమ సంఘం నాయకులు ఘనంగా నివాళులర్పించారు. కరీంనగర్‌లోని జ్యోతిబా పూలే మైదానంలో బిసి సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ ఆద్వర్యంలో పూలే 199వ జయంతి కార్యక్రమానికి జిల్లా అధ్యక్షుడు నాగుల కనకయ్య గౌడ్, రాష్ట్ర కార్యదర్శి కోడూరి పరశురామ్ గౌడ్, మాజీ కార్పోరేటర్ ఎడ్ల అశోక్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రాచమల్ల రాజులు ముఖ్య అతిధులుగా పాల్గొని పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. జ్యోతిబాపూలే మైదానంలో పూలే పుణ్య దంపతుల విగ్రమాలను ఏర్పాటు చేసి గౌరవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు మంతెన కిరణ్, దుప్పటపల్లి మురళి, గుమ్మడి శ్రీనివాస్, సుధాకర్ చారి, బిసి అఖిలపక్ష నాయకులు సిరిశెట్టి రాజేష్ గౌడ్, బిసి సంక్షేమ, అనుబంధ సంఘ నాయకులున్నారు.

**వేములవాడ:** వేములవాడ మండలంలోని శాత్రా జుపల్లిలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ మహిళా డిగ్రీ గురుకుల కళాశాలలో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతిని ఓ స్ఫూర్తితో, అంతర్లీన భావాలతో జరిపారు. ఈ కా ర్యక్రమం ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో చేపట్టబడింది. ఈ వేడుకలో క ళాశాల ప్రిన్సిపల్ డా. కె. లావణ్య, వైస్ ప్రిన్సిపల్ బి. సు మలత, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ వి. స్వప్న, అడ్వైజరీ సభ్యులు ఆర్. దీప్తి, జి. స్వప్నలు, అధ్యాపకులు,విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ జయంతి వేడుక, పూలే ఆశయాలను విద్యార్థుల మనసుల్లో నాటిన ఒక భావోద్వేగ సంఘటనగా నిలిచింది.

**రుద్రంగి :**మహాత్మా జ్యోతిభాపూలే జయంతి సందర్భంగా బహుజన్ సమాజ్ పార్టీ రుద్రంగి మండల ప్రధాన కార్యదర్శి ఎనగందుల సతీష్ ఆధ్వర్యంలో రుద్రంగి ప్రెస్‌క్లబ్‌లో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు.మాజీ మండల అధ్యక్షులు పోసు తిరుపతి, ఎనగందుల రాకేష్; తర్రె గణేష్, తర్రె నందివర్ధన్, చింటూ చింటూ మాదిగ, సింగారపు అభి తదితరులు పాల్గొన్నారు.

**ధర్మపురి:** చదువుతోనే జీవితంలో మార్పు సాధ్యమని విద్యా ప్రాముఖ్యతను చాటి చెప్పిన మహనీయులు మహాత్మా జ్యోతిభాపూలే అందరికి ఆదర్శనీయులని వక్తలు పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా ధర్మపురి పట్టణ కేంద్రంలో ధర్మపురి ఉత్సవ కమిటీ అధ్యక్షులు చిలుముల లక్ష్మ ణ్ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద మహాత్మా జ్యోతిభాపూలే జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఉత్సవ కమిటీ అధ్యక్షుడు చిలుముల లక్ష్మ ణ్ మాజీ ఎంపిపి చిట్టిబాబు, తరాల కార్తీక్, మోలుగూరి రమేష్, అనంతుల లక్ష్మ ణ్, ఆవునూరి శ్రీకాంత్, దాసరి పురుషోత్తం మోలుగూరి రాజన్న పాల్గొన్నారు.

**బిసి సంఘం ఆధ్వర్యంలో**

ధర్మపురి పట్టణ కేంద్రంలో శుక్రవారం బిసి సంఘం ఆధ్వర్యంలో స్థానిక గాంధీ విగ్రహం కూడలిలో మహాత్మా జ్యోతిభాపూలే 199వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నేతలు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు స్థంభంకాడి శ్యాం యువజన సంఘం మండల అధ్యక్షుడు బోగ రమేష్‌ల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మున్సిపల మాజీ చైర్‌పర్సన్ సత్తెమ్మ, ఏఎంసి వైస్ చైర్మన్ సంగ నర్సింహులు, నాయకులు అయ్యోరి రాజేష్, వేముల రాజేష్, కుమ్మరి తిరుపతి, చీపిరి శెట్టి రాజేష్, పిల్లి శ్రీను, గాజు భాస్కర్, పాల్గొన్నారు.

**మల్లాపూర్:**మండల కేంద్రంలో పాటు ఆయా గ్రామాల్లో మహాత్మా జ్యోతిభాపూలే జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని కొత్తబస్టాండ్ ఆవరణలో ఉన్న జ్యోతిభాపూలే విగ్రహానికి ముదిరాజ్ యువకులు పలువురు నాయకులు వేరు వేరుగా పూలమాలలు వేసి నివాళులు అర్పించి జయంతి వేడుకలు నిర్వహించారు. బండి లింగస్వామి రాజ్ కుమార్, పులేరి రామ్, సత్యనారాయణ గౌడ్, లక్ష్మ ణ్, రాజు, లక్ష్మ ణ్, సతీష్, నికేష్, ముదిరాజ్ యువకులు రాజ్ కుమార్, రమేష్, మధు తదితరులు ఉన్నారు.

**పెద్దపల్లి ప్రతినిధి :** సామాజిక అసమానతల మీద అలుపెరగని పోరాటం చేసి, అణగారిన వర్గాల విద్యాభివృద్ధి కోసం కృషిచేసిన గొప్ప సంఘ సంస్కర్త, మహాత్మా జ్యోతిబా పూలే అని రామగుండం మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్ అన్నారు. పూలే జయంతి సందర్భంగా స్దానిక రాజేష్ దియేటర్ సమీపంలోని పాలే విగ్రహానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. నాయకులు నడిపెల్లి మురళీధర్ రావు ,మాజీ కార్పోరేటర్ కుమ్మరి శ్రీనివాస్,పెంట రాజేష్, గోపు అయులయ్య ,అచ్చే వేణు ,బుర్ర వెంకన్న, సట్టు శ్రీనివాస్, ఆర్శనపల్లి శ్రీనివాస్,రామరాజు, కోడి రామకృష్ణ ,అవునూరి వెంకటేష్ ,కిరన్ జీ, తదితరులు పాల్గొన్నారు.

**పెద్దపల్లి టౌన్ :**పెద్దపల్లి జిల్లా కేంద్రంలో శుక్రవారం మహాత్మా జ్యోతి రావు పూలే జయంతి వేడుకలు బీసీ సంఘాల ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అమర్ నగర్ చౌరస్తాలో జ్యోతి రావు పూలే విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. బీసీ నాయకులు బొడ్డుపల్లి శ్రీనివాస్, బుతగడ్డ సంపత్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఉప్పు రాజు, గోపగాని సారయ్య గౌడ్, సయ్యద్ మస్రత్, భూషణవేణ సురేష్ గౌడ్, టి. సుభాష్ రావు, నెత్తట్ల కుమార్, కొమ్ము శ్రీనివాస్, ఎడవల్లి శంకర్, భీమోజు సురేందర్, మారుపాటి రవి, శ్రీనివాస్, నూగిళ్ళ వీరేశం, నక్క సంతోష్, ముక్కెర రాజేశం, ఈర్ల నరేష్, డివిఎస్ మూర్తి, తాళ్ల కళ్యాణ్, అట్ల సమ్మయ్య, రామగిరి రాజమౌళి, పడాల శంకర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

**ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు**

**గొల్లపల్లి :** కుల వివక్షకు వ్యతిరేకంగా సమ సమాజం కోసం పోరాడిన ,బహుజన తత్వవేత్త సామాజిక దర్శనీకుడు మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘ నంగా నిర్వహించారు .జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలో ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షులు కోమల్ల జలంధర్ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ముదిరాజ్ సంఘం మండల గౌరవ అధ్యక్షులు బోయబోతు గంగాధర్ ,మాజీ సర్పంచ్ ముస్కు నిశాంత్ రెడ్డి ,మాజీ వైస్ ఎంపీపీ ఆవుల సత్యం ,ముదిరాజ్ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బొంద్ల నాగరాజు ,పట్టణ అధ్యక్షులు ఐతర వేణి మల్లయ్య ,మధు ,రాకేష్ ,రాజశేఖర్ , రాజయ్య నాయకులు కచ్చు కొమురయ్య ,కల కోట సత్యం ,తాండ్ర కిరణ్ ,కరుణాకర్ ,చెవుల మద్ది శీను ,దావుల రాకేష్ ,ఆవుల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

**ముస్తాబాద్ :** ముస్తాబాద్ మండల కేంద్రంలోని కొత్త బస్టాండ్ ప్రాంతంలో మహాత్మా జ్యోతిభాపూలే 198వ జయంతిని పురస్కరించుకుని జాతీయ బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పూలమాలలు వేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. బిసి సంఘం రాష్ట్ర నాయకులు మెంగని మనోహర్, పిట్ల రాంగోపాల్, కంచం నర్సింహులు, జాల భిక్షపతి, ఎండి. జహంగీర్, విశ్వనాథం అనిల్, కోడె శ్రీనివాస్, కోల శ్రీకాంత్, సురోజుల నరేంద్ర చారి, మల్లెపూల సాయికృష్ణ, దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

**గోదావరిఖని :** బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో బహుజన పితామహుడు, భారత సామాజిక తొలి ఉద్యమ సూర్యుడు మహాత్మా జ్యోతిరావు పూలే 198వ జయంతి కార్యక్రమాన్ని పెద్దపల్లిలోని బిఎస్పి పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు ఇరుకుల్ల రాజనర్సయ్య ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన సేవలు కొనియాడారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిఎస్పి రాష్ట్ర కార్యవర్గసభ్యుడు మాతంగి అశోక్, జిల్లా ఇన్‌ఛార్జిలు ఇరికిల్ల మల్లేష్, పేగ నరేష్‌లు హాజరై పూలే ఉద్యమాలు, ఆయన చేసిన సామాజిక సేవల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు నర్ల గోపాల్ యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి కాంపల్లి బాబు, కార్యదర్శి నక్క తిరుపతి, జిల్లా మహిళా కన్వీనర్ కాంపెల్లి అనిత కేల్ బహుజన్, మాజీ జిల్లా అధ్యక్షులు గొట్టె రాజు, మంథని నియోజవర్గ ఇన్‌ఛార్జి జనగామ రవికుమార్, పెద్దపల్లి నియోజవర్గ ఇన్‌ఛార్జి సీపెల్లి కొమురయ్య, అధ్యక్షుడు బొంకూరి దుర్గయ్య, రామగుండం ఇన్‌ఛార్జి జింక ఉదయ్, పాల్గొన్నారు.



**రామగుండం :** సామాజిక అసమానతలు తొలగించిన క్రాంతిరేఖ, దీన జనుల జీవితాల్లో వెలుగు నింపిన మహానుభావుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని మహిళా విద్యాభివృద్ధికి కృషి చేసి సామాజిక విప్లవానికి ఆయన పునాది వేశారని పలువురు వక్తలు అన్నారు. శుక్రవారం రామగుండం పట్టణం అంబేద్కర్‌చౌక్ వద్ద పూలే జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం నాయకులు కె.గంగప్రసాద్, ఆరుముళ్ల సదానందం, లగిశెట్టి రవికుమార్, జాగటి శ్రీకాంత్, సుందిళ్ల సదానందం, గుర్రాల నర్సింహులు, ఆరుముళ్ల సుధాకర్, కొమ్మరాజుల మల్లేష్, టి.శ్రీనివాస్, ముత్తారం శ్రీనివాస్, ఇమ్మిడిశెట్టి శివప్రసాద్, ఆరుముళ్ల కనకపాల్, లక్ష్మ ణ్, డి.శ్రీనివాస్, పాల సురేష్‌లు పాల్గొన్నారు.

**ములవాడ:** వేములవాడ మండలంలోని శాత్రాజుపల్లిలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ మహిళా డిగ్రీ గురుకుల కళాశాలలో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతిని ఓ స్ఫూర్తితో, అంతర్లీన భావాలతో జరిపారు. ఈ కార్యక్రమం ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో చేపట్టబడింది. ఈ వేడుకలో కళాశాల ప్రిన్సిపల్ డా. కె. లావణ్య, వైస్ ప్రిన్సిపల్ బి. సుమలత, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ వి. స్వప్న, అడ్వైజరీ సభ్యులు ఆర్. దీప్తి, జి. స్వప్నలు, అధ్యాపకులు మరియు విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ జయంతి వేడుక, పూలే ఆశయాలను విద్యార్థుల మనసుల్లో నాటిన ఒక భావోద్వేగ సంఘటనగా నిలిచింది.

**గోదావరిఖని :** ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను ఎన్‌టిపిసి పట్టణంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా కో కన్వీనర్ పెగడపల్లి నారాయణ, కాంగ్రెస్ పార్టీ 2, 3, 4వ డివిజన్ అధ్యక్షులు నాగభూషణం, ఈదునూరి మల్లేష్, భరత్‌గౌడ్, నాయకులు సానపురి శ్రీనివాస్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పెగడపల్లి రమేష్‌బాబు, కంది చంద్రయ్య, ఎన్‌టిపిసి ఆటో యూనియన్ ప్రధాన కార్యదర్శి రేవెల్లి లక్ష్మ ణ్, రాములు, మెరుగు తిరుపతిలు పాల్గొన్నారు.

**కరీంనగర్:**శాతవాహన విశ్వవిద్యాలయంలో మహనీయుల జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని 3.5 కిలోమీటర్ల ర్యాలీని మహాత్మా జ్యోతిబాపూలే పార్కు నుంచి విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య ఉమేష్ కుమార్ ప్రారంభించారు. రిజిస్ట్రార్ ఆచార్య జాస్తి రవికుమార్, ఓఎస్‌డి టు విసి హరికాంత్, జాతీయ సేవాపతకం సమన్వయకర్త డా. మనోహర్, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సుజాత, సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ డా.జయంతి, డా.పద్మావతి, డా. శ్రీవాణి, డా.రంగప్రసాద్, డా.అబ్రరూల్ బాఖీ, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొని గీతా భవన్ నుంచి విశ్వవిద్యాలయ పరిపాలన భవనం వరకు ర్యాలీగా చేరుకున్నారు. ఎస్‌యు పరిధిలోని వివిధ కలాశాలల అధ్యాపకులుతదితరులున్నారు.

# ప్రజాసంక్షేమానికి కాంగ్రెస్ పెద్దపీట

### ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**ప్రజాపక్షం/గంగాధర:** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ పాలనలో రాజ్యాంగ పరిరక్షణ ప్రశ్నార్ధకంగా మారిందని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. గంగాధర మండల కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ పాదయాత్రలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. ఏఐసిసి పిలుపు మేరకు చొప్పదండి నియోజకవర్గంలోని ప్రతి గడపకు పాదయాత్రను నిర్వహస్తామన్నారు. గత పదేళ్లు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రజాసంక్షేమాన్ని విస్మరించిందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజాసంక్షేమానికి పెద్దపీట వేసిందన్నారు. ఈ యాత్రను పార్టీ శ్రేణులు



విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత శ్రీనివాస్, వెలిచాల తిర్మల్ రావు, రాజగోపాల్‌రెడ్డి, మండల అధ్యక్షుడు పురమల్ల మనోహర్, దుబ్బాసి బుచ్చయ్య, పడ్నాల రాజన్న, తాళ్ల శ్రీనివాస్, రామిడి రాజిరెడ్డి, బూరుగు గంగన్న, దోర్నాల శ్రీనివాస రెడ్డి, వేముల భాస్కర్, వేముల అంజి ఎస్సీ సెల్ అధ్యక్షుడు కొలెపాక స్వామి, ఒడ్నాల యగ్నేష్, రోమాల రమేష్, కర్ర విద్యాసాగర్ రెడ్డి, సత్తు కనుకయ్య, రేండ్ల శ్రీనివాస్, మంత్రి మహేందర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు దూలం వీరేశం, దీకొండ మధు, గరికంటి కరుణాకర్, చందు, సతీష్, ముచ్చె శంకర్, గంగాధర సుదర్శన్, నాగేందర్ రెడ్డి, పెద్దోళ్ల రాజేశం, రామంచ రాజు, ప్రభాకర్, ఆనంద్, కరీం, దోమకొండ మహేష్, పిట్టల మల్లేశం, నగేష్, ప్రభాకర్, శ్రీనివాస్, కోలాపురం లక్ష్మణ్, కుమారస్వామి, కముటం శ్రీనివాస్, రొండ్ల అనిల్ తదితరులున్నారు.

## ఐఎంఎ కాన్ఫరెన్స్‌కు ఎమ్మెల్సీ రమణకు ఆహ్వానం



**ప్రజాపక్షం/జగిత్యాల ప్రతినిధి :** జగిత్యాల ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సభ్యులు శుక్రవారం ఎమ్మెల్సీ ఎల్. రమణను జగిత్యాలలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈనెల 27న జగిత్యాల ఐఎంఎ ఆధ్వర్యంలో మొదటిజిమ్ కాన్ 2025, వార్షిక మెడికల్ కాన్ఫరెన్స్ విరుపాక్షి గార్డెన్స్‌లో జరిగే కార్యక్రమానికి రావాలని ఎమ్మెల్సీకి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల ఐఎంఎ అధ్యక్షులు డాక్టర్. గూడూరి హేమంత్, ప్రధాన కార్యదర్శి డాక్టర్. ఆకుతోట శ్రీనివాస్ రెడ్డి, ట్రెజరీ డాక్టర్. కోటగిరి సుధీర్, ఎగ్జిక్యూటివ్ మెంబర్ డాక్టర్. నవీన్, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గట్టు సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## మామిడాలపల్లి గ్రామవాసికి డాక్టరేట్




**ప్రజాపక్షం/వీణవంక:** కరీంనగర్ జిల్లా వీణవంక మండలం మామిడాలపల్లికి చెందిన గుడిపాటి వెంకట్‌రెడ్డి అరుణ దంపతుల కుమారుడు గుడిపాటి నవీన్‌రెడ్డి డాక్టరేట్ అందుకున్నారు. అస్సాం అగ్రికల్చర్ యూనివర్సిటీ డాక్టర్ అంజుమోని దేవి ఆధ్వర్యంలో పిహెచ్‌డి పూర్తి చేశాడు. శుక్రవారం అధికారికంగా అస్సాం రాష్ట్ర గవర్నర్ లక్ష్మణ్ ఆచార్య చేతుల మీదుగా డాక్టరేట్ అందుకోవడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నాయకుడు చింతల శ్యామ్ సుందర్ రెడ్డి ఫోన్ లో సంప్రదించి నవీన్‌రెడ్డిని అభినందించారు.

## జగిత్యాలలో పోషణ్ పక్వాడ్ కార్యక్రమం

**ప్రజాపక్షం/జగిత్యాల ప్రతినిధి :** జగిత్యాల జిల్లా కేంద్రంలోని విద్యానగర్, రాయికల్ మండలంలో మైతపూర్ లోని 2 కేంద్రంలో శుక్రవారం ఐసిడిఎస్ అధికారుల ఆధ్వర్యంలో పోషణ పక్వాడ్ కార్యక్రమంలో భాగంగా పిల్లలకు అన్నప్రాసన, అక్షరాభ్యాసం సీమాంతాలు నిర్వహించారు. అనంతరం ఐసిడిఎస్ సూపర్ వైజర్లు కవితా రాణి, పద్మావతిలు మాట్లాడుతూ తినే ఆహార పదార్థాలలోరోజుకు ఒక పూట చిరుధాన్యాలు ఉండేలా చూసుకోవాలన్నారు. పిల్లలు మొదటి వెయ్యి రోజుల ప్రాముఖ్యత గురించి తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తల్లులకు అవగాహనా కల్పించారు. పిల్లలకు ఆరు నెలల వరకు తల్లిపాలు పట్టించాలని, పిల్లల పెరుగుదల, పర్యవేక్షణ గురించి తల్లులకు కవిత రాణి, పద్మావతి లు అవగాహనా కల్పించారు.ఆహార పదార్థలు, చిరు దాన్యాలు ఉపయోగించి వంటకాలను తయారు చేయడం పై ప్రదర్శ న ఏర్పాటు చేశారు.హెల్త్ సూపర్వైజర్ ఇల్లందుల శ్రీనివాస్, ఏఎన్ఎం మాదేశి శిరీష, హేమలత, గ్రామ కార్యదర్శి తొగిటి వేణు, గర్భిణీలు, బా లింతలు, కిశోర బాలికలు, అంగవాడీ టీచర్స్ అరుణ, జయమాల, మమత, శాంత, స్రవంతి, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## రక్తదాత ప్రాణదాత..

**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట :**మండల కేంద్రానికి చెందిన సహాయస్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు రక్తదాత వంగగిరిధర్‌రెడ్డి యాభై సార్లు రక్తాన్ని ఇచ్చి యువతకు ఆదర్శంగా నిలుస్తున్నాడు,రాజన్నసిరిసిల్లా జి ల్లాలోని సిరిహాస్పిటల్‌లో లక్ష్మి నారయణ అనే పేషంట్‌కు అత్యవసర సమయంలో ఓ పాసిటివ్ రక్తం అవసరం ఉండగా వెంటనే రాజన్న సిరిసిల్లాకు చేరుకుని బ్లడ్‌డోనెట్ చేశారు.గతంలో మెగాస్టార్ చిరంజీవి.అల్లు అరవింద్, పవన్‌కళ్యాణ్ చేతుల మీదుగా ప్రశంశా పత్రాన్ని అందుకున్నారు. బ్లడ్‌బ్యాంక్ ద్వార రక్తాన్ని ఇచ్చి రక్తదానం చేసి ప్రాణాల్ని నిలబెడుతున్నాడు. ఇప్పటివరకు 50 సార్లు ఇచ్చానని పేర్కొన్నాడు. తలసేమియా చారిటబుల్ ట్రస్టు సొసైటీ, వైధ్యులు రాజన్నజిల్లా తరపున అభినందించి అత్యుత్తమ సర్టిఫైడ్ ఇచ్చారు. సహచర బృందం గిరిధర్‌రెడ్డిని అభినందలతో ముంచెత్తారు.

# ఐలయ్య నేత్రాలు.. సజీవం..!



**ప్రజాపక్షం/గోదావరిఖని :** పెద్దపల్లి జిల్లా గోదావరిఖని మార్కండేయకాలనీకి చెందిన సామాజిక సేవకుడు, జిల్లా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ(సీడబ్ల్యుసీ) సభ్యులు, రాష్ట్ర చేయూత ఫౌండేషన్ ఫర్ ఆర్గాన్ ట్రాన్స్ ప్లాంటేషన్ వ్యవస్థాపకుడు, యోగా గురువు నీలం ఐలయ్య(48) అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందాడు. ఐలయ్య నేత్రాలను ఆయన కుటుంబసభ్యులు దానం చేశారు. మరో ఇద్దరికి కంటిచూపును ప్రసాదించేందుకు ముందుకు వచ్చారు. సదాశయ ఫౌండేషన్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి కె.ఎస్.వాసు సూచన మేరకు ఎల్‌వి.ప్రసాద్ ఐ బ్యాంక్ టెక్నిషియన్ ప్రదీప్ నాయక్ కుటుంబసభ్యులకు అవగాహన కల్పించారు. ఐలయ్య నేత్రాలను టెక్నిషియన్ ప్రదీప్ నాయక్ సేకరించి హైదరాబాద్ ఐ బ్యాంక్‌కు తరలించారు. ఐలయ్య మృతి పట్ల ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, గౌరవ అధ్యక్షుడు సానా రామకృష్ణారెడ్డి, ముఖ్య సలహాదారులు నూక రమేష్, కార్యదర్శి భీష్మాచారి, ప్రచార కార్యదర్శి కె.ఎస్.వాసు, జిల్లా సీఎల్‌సీ చైర్మన్ శ్రీధర్, బీజెపి నాయకుడు పిడుగు కృష్ణ, రామగుండం లయన్స్ క్లబ్ అధ్యక్షులు పి.మల్లిఖార్జున్, అడ్వకేట్ సత్యం, పీజీ కాలేజీ వాకర్స్ తదితరులు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. నేత్రదానం చేసి ఆదర్శంగా నిలిచిన నేత్రదాత కుటుంబసభ్యలను వారు అభినందించారు.

## అక్రమ నిర్మాణాలు కూల్చివేత

**ప్రజాపక్షం/కొత్తపల్లి:**కరీంనగర్ రూరల్ మండలంలోని నగునూర్ గ్రామంలోని సర్వేనెంబర్ 471లో యెముండ్ల లచ్చుమ్మ కనకయ్య దం పతులు ప్రభుత్వస్థలాన్ని కబ్జాచేసి అక్రమంగా ఇంటి నిర్మాణం చేస్తున్నారని తొంటి మహేందర్ జిల్లా పంచాయతీ అధికారికి ఫిర్యాదు చేశారు. డిపివో ఆదేశాల మేరకు ఎంపివో జగన్‌మోహన్ రెడ్డి ఆద్వర్యంలో పంచాయతీ కార్యదర్శి లచ్చయ్య, సిబ్బంది నిర్మాణాలను కూల్చివేశారు. ఈ సంధర్బంగా ఎంపివో జగన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ అక్రమ నిర్మాణాలకు పాల్పడితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కూల్చివేతలో గ్రామ పంచాయతీ కారోబార్ ఫరూక్, సిబ్బంది తదితరులున్నారు.

## రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు

### మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి

**ప్రజాపక్షం / రుద్రంగి :** రుద్రంగి మండల ఉమ్మడి మానాల పరిధిలోని పలు గ్రామాలలో రైతు వేదిక వద్ద ఐకెపి ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మార్కెట్ కమిటీ చైర్మన్ చెలుకల తిరుపతి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆదేశాల మేరకు యూనియన్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి సూచనల మేరకు ఉమ్మడి మానాలలో వరి ధాన్య కొనుగోలు కేంద్రాలను ప్రారంభించినట్లు తెలిపారు. వ్యవసాయ అధికారి ప్రియదర్శిణి, నాయకులు జలపతి, రవీందర్, మోహన్, చిన్నారెడ్డి, రైతులు, ఐకెపి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చింతకుంట అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ్ మేళా

**ప్రజాపక్షం/కొత్తపల్లి:** ఐసిడిఎస్ ఆద్వర్యంలో శుక్రవారం పోషణ పక్ష మేళా నిర్వహించారు. కొత్తపెల్లి మండలంలోని చింతకుంట గ్రామం శాంతినగర్ అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ పక్షం ప్రీ స్కూల్ మేళా కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఐసిడిఎస్ సూపర్‌వైజర్ ఎస్. అరుణ హాజరై మాట్లాడారు. శుక్రవారం అందరూ రావాలని కోరారు. ఆరోగ్యంగా ఉండడానికి పోషకాహారం తీసుకోవాలని వేయి రోజుల యొక్క ప్రాముఖ్యతను వివరించారు. అంగన్‌వాడీ కేంద్రానికి పిల్లలను పంపించాలని సూచించారు. చిన్నారుల ప్రదర్శన చూపరులను ఆకట్టుకుంటుంది. ఈ కార్యక్రమంలో పల్లె దవాఖాన డాక్టర్ నవ్య, హెచ్‌ఎస్ సులోచన, ప్రధానోపాధ్యాయులు గౌస్, స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్, ఎంఎన్‌ఎస్ జుబేదా, వార్డు ఆఫీసర్ సత్తిరెడ్డి, అంగన్‌వాడీ టీచర్స్ సరిత, జమున, సునీత, కనకతార, ఇందిరా ఆయాలు, ఆశ శారద, సరోజ, గ ర్బవతులు, బాలింతలు, పిల్లలు, హాజరయ్యారు.

## పౌష్టికాహారంతోనే అనేక లాభాలు

**ప్రజాపక్షం / మల్లాపూర్ :** గర్భిణీలు బాలింతలు పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా అనేక లాభాలు చేకూరుతాయని మొగిలిపేట అం గన్వాడీ టీచర్ శ్యామల అన్నారు. ఈ మేరకు శుక్రవారం మొగిలి పేట గ్రామంలోని మొదటి అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించిన పోషణ పక్షం కార్యక్రమంలో గర్భిణీలు బాలింతలతో కలిసి సమావేశం ఏర్పాటు చేసి అవగాహన కల్పించారు. పిల్లలు పెరుగుదల, చిన్నారులకు ఇవ్వాల్సిన పోషక ఆహారం రక్తహీనత పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తూ వివరించారు. అంగన్వాడీ టీచర్ శ్యామల గర్భిణీలు బాలింతలు చిన్నారులు పాల్గొన్నారు.

## మూర్మూర్‌లో పోషణ్ అభియాన్

**ప్రజాపక్షం/అంతర్గాం :** పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం మూర్మూర్‌లోని ఆదర్శ అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం పోషణ్ అభియాన్ కార్యక్రమాన్ని చేపట్టారు. గర్భిణులు, బాలింతలకు పోషకాహారం, ఆరోగ్య జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు. కేంద్రంలోని 77 మంది పూర్వ ప్రాథమిక విద్యార్థులకు బరువు, ఎత్తు కొలతలు సేకరించి వివరాలు నమోదు చేశారు. అధికారుల ఆదేశాల మేరకు తల్లులు, పిల్లలకు సక్రమంగా పోషకాహారం అందిస్తున్నట్లు అంగన్వాడీ ఉపాధ్యాయురాలు పెండ్యాల విమల తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ ప్రాజెక్టు అంతర్గాం సెక్టార్ పర్యవేక్షణాధికారి అంజలి, గ్రామ పంచాయతీ కార్యదర్శి కమల, స్వాతి, లావణ్య, జ్యోతి, లక్ష్మిలు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరి హక్కులను కాపాడేది రాజ్యాంగము



**ప్రజాపక్షం/కొత్తపల్లి:**ప్రతి ఒక్కరి హక్కులను కాపాడేది రాజ్యాంగం అని కరీంనగర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి పురమల్ల శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం కరీంనగర్ రూరల్ మండలంలోని దుబ్బపల్లి, తాహెర్ కొండాపూర్, చెర్లబూత్కూర్ గ్రామాలలో జై బాపు, జైభీమ్, జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ యాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి పురుమల్ల శ్రీనివాస్ హాజరై మాట్లాడుతూ రాజ్యాంగం అనేది ప్రతి ఒక్కరికి వారి పరిస్థితులను బట్టి సమాన హక్కులను కల్పించేలా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ భారతదేశాన్ని రక్షించేందుకు రూపొందించారని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం స్వా తంత్రం తెచ్చినప్పటి నుంచి చేసిన అభివృద్ధి పనులను వివరించారు. కరీంనగర్ సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సాయిని తిరుపతి, కరీంనగర్ రూరల్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకుల శ్రావణ్, చెర్లబూత్కూర్ గ్రామశాఖ అధ్యక్షుడు నారాయణ, కాంగ్రెస్ నాయకులు, యువజన కాంగ్రెస్ సభ్యులు, మహిళా కాంగ్రెస్ సభ్యులు, పాల్గొన్నారు.

## చిన్నారుల ఎదుగుదలే లక్ష్యంగా అంగన్‌వాడీ కేంద్రాలు

**ప్రజాపక్షం /ముత్తారం :** చిన్నారుల ఎదుగుదలే లక్ష్యంగా అంగన్వాడి కేంద్రాలు పనిచేయడం జరుగుతుందని ఎంపీడీవో సురేష్, ఎంపీఓ గోవర్ధన్ అన్నారు. శుక్రవారం ముత్తారం మండలంలోని కేసనపల్లి గ్రామాలతోపాటు తదితర గ్రామాల్లోని అంగన్వాడి కేంద్రాలను ఎంపీడీవో సురేష్, ఎంపీ ఓ గోవర్ధన్ పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలకు వస్తున్న చిన్నారుల బరువులు, కొలతలు తీసేందుకు పక్క ప్రణాళికలు సిద్ధం చేశారు. చిన్నారుల భవిష్యత్తును తీర్చిదిద్దడమే లక్ష్యంగా బీడబ్ల్యూఓ వేణుగోపాల్ ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడీ టీచర్లతో పాటు ఆయాలు చిన్నారుల తల్లులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం





ప్రజాపక్షం/ఆర్మూర్:మండలంలోని చేపూర్ గ్రామంలో శుక్రవారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గ్రామ అయ్యప్ప మహిళా సంఘం ఆధ్వర్యంలో ఆర్మూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సురకంటి చిన్నారెడ్డి చేతుల మీదుగా కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ గ్రేడ్ దొడ్డు రకం రూ. 2320, కామన్ రకం రూ. 2300, సన్న రకానికి రూ. 2300, బోనస్ 500 లభిస్తుందని వారు తెలిపారు. ఈ సౌకర్యాన్ని చేపూర్, పల్లె గ్రామాలకు చెందిన ప్రతి ఒక్క రైతు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కష్టపడి పండించిన పంటను దళారులను నమ్మి అమ్మి మోసపోవద్దని రైతులకు విజ్ఞప్తి చేశారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని విక్రయిస్తే మద్దతు ధర లభిస్తుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో చేపూర్ పల్లె గ్రామాల కాంగ్రెస్‌పార్టీ శాఖ అధ్యక్షులు దాసరి శ్రీకాంత్, రామ్‌సన్, తాజా మాజీ సర్పంచ్ ఇందూరు సాయన్న, మాజీ సర్పంచ్ గంగారెడ్డి, ఓబిసి మండల అధ్యక్షుడు కటికె శ్రీనివాస్, క్రిస్టియన్ మైనార్టీ మండల అధ్యక్షుడు కంపదండి వినోద్, పల్లె విడిసి అధ్యక్షుడు ఎస్.రవి. కోశాధికారి తదితరులు పాల్గొన్నారు.

**ఐకెపి ద్వారా కొనుగోలుకేంద్రం ప్రారంభం**

నిజాంసాగర్:మహ్మద్‌నగర్ మండలంలోని కొమలంచ గ్రామంలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం వరి ధాన్యం కొనుగోలుకేంద్రాన్ని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలుకేంద్రాలను సద్వినియోగం చేసుకుని తాము పండించిన ధాన్యం ప్రభుత్వం కల్పిస్తున్న మద్దతు ధరకు విక్రయించుకుని లాభపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సవాయిసింగ్, మహిళా సంఘం ఏపీఎం రాంనారాయణగౌడ్, వీసీ విఠల్, అధ్యక్షులు విజయ, సుగుణ, నాయకులు నాగభూషణ్ గౌడ్, గంగారెడ్డి, రైతులు పాల్గొన్నారు.

**కొమలంచలో కొనుగోలుకేంద్రం ప్రారంభం**

నిజాంసాగర్:మహ్మద్‌నగర్ మండలంలోని కొమలంచ గ్రామంలో మహిళా సంఘం ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలుకేంద్రాన్ని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి ప్రారంభించారు. రైతులకు మద్దతు ధర కల్పించేందుకే ప్రభుత్వం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సవాయిసింగ్, మహిళ సంఘం ఐకేపీ ఏపీఎం రాంనారాయణగౌడ్, సీసీ విఠల్, అధ్యక్షులు విజయ, సుగుణ, నాయకులు నాగభూషణ్‌గౌడ్, ఖాలెక్, సత్యనారాయణ, గంగారెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగ్ నిర్వాహకుడి అరెస్ట్

ప్రజాపక్షం/బోధన్:బోధన్ పట్టణంలోని బిటి నగర్ ఏరియాలో ఆన్‌లైన్ బెట్టింగ్ నిర్వహిస్తున్నారన్న సమాచారం మేరకు పట్టణ పోలీసులు తనిఖీ నిర్వహించగా బిటి నగర్‌లోని షేక్ సయిద్ అనే వ్యక్తి ఆన్‌లైన్‌లో క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తుండటంతో సయిద్ ని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు పట్టణ సిఐ వెంకట్ నారాయణ తెలిపారు. అతని వద్ద నుంచి మొబైల్ ఫోన్, బ్యాంక్ స్టేట్ మెంట్లు సీజ్ చేసినట్లు పేర్కొన్నారు. నిందితుడిని రిమాండ్ కు తరలించినట్లు వెల్లడించారు.

## మాజీ ఎమ్మెల్యేను పరామర్శించిన ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి



ప్రజాపక్షం/బోధన్:బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే షకీల్ అమీర్ ను మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి పరామర్శించారు. షకీల్ తల్లి షాగుప్త గురువారం మరణించడంతో విషయం తెలుసుకున్న బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి శుక్రవారం బోధన్ పట్టణంలోని షకీల్ నివాసానికి వచ్చి శోక సంద్రంలో ఉన్న మాజీ ఎమ్మెల్యే షకీల్ ఆమెర్ ను కలిసి మనోధైర్యాన్ని ఇచ్చారు. బాల్కొండ ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డితో పాటు బిఆర్ఎస్ నాయకులు తదితరులు షకీల్‌ను పరామర్శించారు.

## విద్యార్థుల స్వచ్ఛభారత్

ప్రజాపక్షం/ధర్పల్లి :ఎన్ఎస్ఎస్ శిబిరంలో భాగంగా ధర్పల్లి మండలం సీతాయిపేట్ గ్రామంలో డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు గ్రామపంచాయతీలో స్వచ్ఛభారత్ కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గిరిరాజ్ కళాశాల చరిత్ర శాఖ అధ్యాపకులు రమేష్‌గౌడ్, ధర్పల్లి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జ్యోతి హాజరై మాట్లాడారు. వాలంటీర్ల సేవలను గణనీయమని పొగిడి వారిని అభినందించారు. ఈ శిబిరంలో భాగంగా మహనీయుల జీవితచరిత్రను విద్యార్థులకు తెలియజేస్తూ మహాత్మా జ్యోతిబా పూలే 199వ జయంతి, బాబు జగ్జీవన్‌రావు, డాక్టర్ బీఆర్.అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఎం.కుమారస్వామి, ధర్పల్లి డిగ్రీ కళాశాల అధ్యాపకులు , ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## రోడ్లపై ఒరిగిన చెట్లను తొలగించాలని వాహనదారుల వేడుకోలు



ప్రజాపక్షం/ఎడపల్లి:నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలంలో నిజామాబాద్‌బోధన్ ప్రధాన రహదారిపై రోడ్డుకు ఒరిగిన చెట్లను తొలగించడంతో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గురువారం కురిసిన వర్షం, ఈదురు గాలుల వల్ల రోడ్లపై , విద్యుత్ లైన్లపై చెట్లు వాలిపోయాయి. దీని వల్ల ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఎదురుగా వచ్చే వాహనాలు కనబడటం లేదని ద్విచక్ర వాహనదారులు చెట్ల కొమ్మలకు తగిలి గాయాల పాలవుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు వెంటనే స్పందించి చెట్లను తొలగించాలని, రోడ్లపై రాకపోకలు సుగమం చేయాలని ప్రజలు కోరుతున్నారు. ఈ సమస్యను త్వరగా పరిష్కరించడానికి అధికారులు వెంటనే స్పందించి చెట్లను తొలగించాలని, ప్రజల ఇబ్బందులను నివారించాలని వాహనదారులు కోరుతున్నారు.

## రాహుల్ గాంధీ ఐక్యతకు నాంది పలికారు..

ప్రజాపక్షం / బాన్సువాడ: ఏఐసిసి అగ్రనేత రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర ద్వారా దేశ వ్యాప్తంగా ఐక్యత భద్రత సమానత్వానికి నాంది పలికారని జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి అన్నారు. శుక్రవారం బాన్సువాడ మండలంలోని తాడ్కోల్ గ్రామంలో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని పలు కాలనీలు తిరుగుతు ,ఆయన మాట్లాడుతూ యువత రాజ్యాంగం పట్ల అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని , మహిళలు, దళితులు ఆదివాసీలు సామాజికంగా బలహీన వర్గాల హక్కుల కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాటం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నా రు.

## రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర

ప్రజాపక్షం/నిజాంసాగర్;జుక్కల్ నియోజకవర్గ ఎమ్మెల్యే లక్ష్మీ కాంతారావు ఆదేశానుసారం రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రకు నిజాంసాగర్ మండలం సుల్తాన్‌నగర్ గ్రామంలో ఓ శ్రద్ధాభరిత కార్యక్రమం నిర్వహించారు. పిట్లం ఏఎంసీ చైర్మెన్ మనోజ్‌కుమార్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఏలే మల్లికార్జున్ ఆధ్వర్యంలో జైబాపు, జై భీమ్, జై సంవిధాన్ నినాదాలతో గ్రామ వీధుల్లో ప్రదర్శన జరిపారు.పాదయాత్రలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామపెద్దలు పాల్గొన్నారు .

## సిసిరోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

ప్రజాపక్షం/నిజాంసాగర్;మహ్మద్‌నగర్ మండలంలోని నర్వ గ్రామంలో శుక్రవారం నాడు నూతనంగా సీసీరోడ్డు పనులను కాంగ్రెస్ సీనియర్ నాయకుడు భూమాగౌడ్ గ్రామ యువకులతో కలిసి ప్రారంభించారు. జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కార్, నిజాంసాగర్ మాజీ జడ్పీటీసీ జయప్రదీప్ల కృషితోనే ఎన్ఆర్ఈజీఎస్ నిధులు 5 లక్షల రూపాయలతో సీసీరోడ్డు మంజూరు చేశారని వారు పేర్కొన్నారు.

## హనుమాన్ శోభాయాత్రకు అధికారులకు, ప్రజా ప్రతినిధులకు ఆహ్వానం



ప్రజాపక్షం/ కాగజ్‌నగర్ :కాగజ్‌నగర్ పట్టణంలో నేడు హనుమాన్ జన్మోత్సవం పురస్కరించుకుని కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా అధికారులకు, ప్రజా ప్రతినిధులకు హిందూ జాగరణ్ మంచ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఆహ్వాన పత్రికలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ భవనంలోని కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే, అడిషనల్ కలెక్టర్ దీపక్ తివారిని మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించారు. అలాగే జిల్లా ఎస్పి కార్యాలయంలో ఎస్పి శ్రీనివాసరావును, కాగజ్‌నగర్ డిఎస్పి కార్యాలయంలో డిఎస్పి రామానుజంను, సిర్పూర్ ఎంఎల్ఏ నివాసంలో ఎంఎల్ఏ డా. పాల్వాయి హరీష్‌బాబును, ఎంఎల్సి దండేవిఠల్‌ను, మాజీ ఎంఎల్ఏ కోనేరు కోనప్పను, మాజీ జడ్పి చైర్మన్ కోనేరు కృష్ణను, బిఆర్ఎస్ నాయకులు ఆర్ ఎస్ ప్రవీణ్‌కుమార్‌ను, లెండుగురె శ్యామ్‌రావును, బిజెపి మాజీ జిల్లా అధ్యక్షులు డా. కొత్తపల్లి శ్రీనివాస్‌ను, కాంగ్రెస్ నాయకులు రావి శ్రీనివాస్‌ను, కాగజ్‌నగర్ అంబేద్కర్ ఉత్సవ కమిటి సభ్యులను మర్యాదపూర్వకంగా కలిసి శోభ యాత్రకు ఆహ్వాన పత్రికలు అందజేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో హిందూ జాగరణ్ మంచ్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ భద్రత కల్పించండి..

### విసికి వినతి పత్రం అందజేసిన అధ్యాపక సంఘం..



ప్రజాపక్షం/బైంసా :ఆర్జీయూకేటీ టీచింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వీసీ ప్రొఫెసర్ గోవర్ధన్ కి వినతి పత్రం అందజేశారు.జీవో నెంబర్ 21 రద్దు చేయాలని కోరుతూ,విశ్వవిద్యాల స్థాపన నుండి చాలీచాలని జీతాలతో పనిచేస్తున్నామని అధ్యక్షుడు శ్రీశైలం తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విశ్వవిద్యాలయాల్లో రెగ్యులర్ పోస్టులను నియమించాలని జీవో నెంబర్ 21 తీసుకురావడంతో తీవ్ర ఆందోళనలకు గురవుతున్నామని తెలిపారు.తమ సర్వీసులను క్రమబద్ధీకరించిన తదనంతరమే రెగ్యులర్ నోటిఫికేషన్ కు వెళ్లాలని వైస్ ఛాన్సలర్ ద్వారా ప్రభుత్వాన్ని కోరారు.విశ్వవిద్యాలయ అభివృద్ధిలో తమ పాత్ర ఎంతో ఉందని,విద్యార్థులను తీర్చిదిద్దడంలో తమ శ్రమ దాగి ఉందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సభ్యులు డాక్టర్ విజయ్ కుమార్,డాక్టర్ మధుసూదన్,శ్రీధర్,హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పూలే జయంతికి ప్రభుత్వం అధికారికంగా సెలవు దినంగా ప్రకటించాలి..

### బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు డా.ఉప్పు కృష్ణంరాజు



ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ :బడుగు బలహీన వర్గాల ఆశ జ్యోతి మహాత్మా జ్యోతి బా పూలే అని నిర్మల్ జిల్లా బిసి సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షుడు డా.ఉప్పు.కృష్ణంరాజు అన్నారు.శుక్రవారం మహాత్మా జ్యోతి బా పూలే జయంతి వేడుకలను నిర్మల్ జిల్లా బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయాన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల కోసం తమ ప్రాణాన్ని త్యాగం చేసిన గొప్ప వ్యక్తి పూలే అని ఆయన జయంతిని పురస్కరించుకొని ఏప్రిల్ 11వ తేదీని తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా సెలవు ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు.మరో వైపు వచ్చే ఏప్రిల్ 11 నాటికి నిర్మల్ నడిబొడ్డున మహాత్మా జ్యోతి బా పూలే దంపతుల విగ్రహాలను ఏర్పాటు చేస్తామని ఆయన చెప్పారు.ఈ కార్యక్రమంలో నిర్మల్ జిల్లా బిసి సంక్షేమ సంఘం జిల్లా కో.కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్‌టిఒను కలిసిన ఆర్‌టిసి డిఎమ్‌కె.పండరి..

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :**నిర్మల్ ఆర్‌టిసి డిపోకు ఇటీవలే బదిలీపై వచ్చిన డిపోమేనేజర్ కే.పండరి ఈ రోజు ప్రాంతీయ రవాణా శాఖ అధికారి దుర్గాప్రసాద్ ను మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు.ఈ నెల 6వ తేదీన భద్రాచలం లో జరిగిన శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవంలో వాడిన ముత్యాల తలాంబ్రాలను డిపోమేనేజర్ అర్టీఓ దుర్గాప్రసాద్ కు అందచేశారు.కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ లు ఐ.రాజశేఖర్,నవీన్ కుమార్ పాల్గొన్నారు.

## వాస్తవాలను ప్రజల వద్దకు తీసుకెళ్లటమే..

**ప్రజాపక్షం/ధర్పల్లి:**వాస్తవాలను ప్రజల వద్దకు తీసుకెళ్లటమే జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమమని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆర్మూర్ చిన్నబాల్‌రాజ్ అన్నారు. శుక్రవారం జై బాపు జై బీమ్, జై సంవిధాన్ లో భాగంగా మండలంలోని దమ్మన్నపేట్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో పాదయాత్ర నిర్వహించి మాట్లాడారు. గ్రామాల్లో ర్యాలీలు పాదయాత్రలు, సమావేశాలు అవగాహన కార్యక్రమాలతో ప్రజలను చైతన్యం చేయటం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ౠణా కలాన్‌లో ముందస్తు బడిబాట

**ప్రజాపక్షం/ఎడపల్లి:**నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలంలోని ౠణాకలాన్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరేందర్ ఆధ్వర్యంలో శుక్రవారం నుంచి ముందస్తు బడిబాట కార్యక్రమాన్ని ఉపాధ్యాయులు చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామంలో బడిఈడు పిల్లలు ఎంతమంది ఉన్నారని గుర్తించి వారి వారి ఇండ్లలోకి వెళ్లి ప్రభుత్వ పాఠశాలలో చదవడం వల్ల కలిగే లాభాలు, వచ్చే సదుపాయాలను ఉపాధ్యాయులు తల్లిదండ్రులకు వివరించారు. ఈ కార్యక్రమంలోఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కేంద్రం రాజ్యాంగాన్ని మార్చే కుట్ర చేస్తుంది..

### డిసిసిఅధ్యక్షుడు శ్రీహరిరావు..



**ప్రజాపక్షం/సోన్ :**కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని మార్చే కుట్ర చేస్తోందని డిసిసిఅధ్యక్షుడు కూచాడి శ్రీహరి రావు అన్నారు.కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే,పార్లమెంట్‌లో ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ పిలుపు మేరకు సోన్ మండల కేంద్రంలో శుక్రవారం జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు.అంబేద్కర్,గాంధీ, చాకలి ఐలమ్మ విగ్రహాలకు నివాళులర్పించారు.అనంతరం రాజ్యాంగ పీఠికతో ప్రదర్శన జరిపారు.పార్లమెంట్ సాక్షిగా అంబేద్కర్‌ను,రాజ్యాంగాన్ని బిజెపి పార్టీ అవమానించిందని అన్నారు.రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఆలోచనలను కాపాడుకుంటూ జై బాపు.జై భీమ్ సంవిధాన్ నినదంతో ఉద్యమిందామని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మధుకర్ రెడ్డి,రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షులు వేణి రెడ్డి,ఎఎంసి వైస్ చైర్మన్,,తదితరులు ఉన్నారు.

# 27న వరంగల్లో బిఆర్ఎస్ రజతోత్సవ సభ



**ప్రజాపక్షం/లోకేశ్వరం ;**మండలం కేంద్రంలో బిఆర్ఎస్ రజతోత్సవాల సందర్భంగా ఈ నెల 27న వరంగల్లో నిర్వహించే సభకు నియోజకవర్గం నుంచి భారీ సంఖ్యలో నాయకులు,కార్యకర్తలు తరలిరావాలని బిఆర్ఎస్ ముధోల్ నియోజకవర్గం సమన్వయ సమితి సభ్యులు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా మాజీ జెడ్పి చైర్మన్ లోలం శ్యాంసుందర్ పిలుపునిచ్చారు.శుక్రవారం లోకేశ్వరంలో సమావేశం ఏ ర్పాటు చేసి ముఖ్య నేతలతో సమావేశంలో ఆయన మాట్లాడుతూ..త్వరలో మరో సమావేశాన్ని నిర్వహించి పార్టీ శ్రేణులను తరలించే విషయాన్ని చర్చిస్తానని,దీనికి సంబంధించిన తేదీని ఒకటి రెండు రోజుల్లో ప్రకటిస్తానని చెప్పారు.లోకేశ్వరం ముధోల్ నియోజకవర్గం నుండి వేల మందికి తక్కువ కాకుండా వరంగల్ సభకు వెళ్లాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మాజీ మండల కన్వీనర్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా మాజీ జెడ్పీ చైర్మన్,కరిపే శ్యాంసుందర్,మాజీ ఎంపిపి లక్ష్మి సాగర్,లోకేశ్వర్ టిఆర్ఎస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు దిగంబర్,బిఆర్ఎస్ మండల సోషల్ మీడయా కన్వీనర్ బండి ప్రశాంత్,నాయకులు,మాజీ ఎంపిటిసి ఎస్టీ సెల్ కన్వీనర్ ,ఆనందరావు,పలువురు మాజీ ప్రజాప్రతినిధులు,నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు.

## రేణుక ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన



**ప్రజాపక్షం/నస్పూర్ :**ప్రజల అధ్యాత్మీక విశ్వాసాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ స్థలంలో ఆలయాన్ని ఏర్పాటు చేయడం చాలా అర్థవంతమైన నిర్ణయం అని బిజెపి జిల్లా నాయకులు రఘునందన్ రావు పేర్కొన్నారు. శుక్రవారం నస్పూర్ సుందరయ్య కాలనీలో స్థానికులు నిర్మించిన శ్రీ రేణుక ఎల్లమ్మ విగ్రహాన్ని నూతనంగా ప్రతిష్టాపన చేయడం జరిగింది. ఈ సందర్భంగా మహా అన్నదాన కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రఘునందన్ రావు మాట్లాడుతూ ప్రజల విశ్వాసానికి కేంద్రంగా నిలిచేలా ఆలయం అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడంలో గూళ్ల బాలాజీ, తాగం సతీష్, జుమ్మడి శిల్ప, దైగం స్వరూప, బమ్మెర రజిత, వడ్నాల రాజన్న, పల్లెర్ల సర్వేశం, భద్రయ్య, బండారి శంకర్, పెరుగు భీమయ్య, జోగినిసంధ్య, పొల్ల వేణి మధుకర్, రేగుంట లింగయ్యలు ప్రత్యేకంగా కృషి చేశారు. హాజరైన ప్రతీ ఒక్కరికి కమిటి సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

# హనుమాన్ శోభాయాత్రకు భారీ బందోబస్తు

### నిజామాబాద్ పోలీసు కమిషనర్



**ప్రజాపక్షం / నిజామాబాద్ అర్బన్ :**నిజామాబాద్ కమిషనరేటు పరిధిలోని నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్ పరిధిలో ఈనెల 12న నిర్వహించే హనుమాన్ జయంతి, శోభాయాత్ర కార్యక్రమాలు శాంతియుతంగా నిర్వహించాలని ఇందుకోసం 1300 మంది సిబ్బందిని వినియోగిస్తున్నామని పోలీసు కమిషనర్ సాయి చైతన్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. హనుమాన్ శోభాయాత్ర నిర్వహణకై నిజామాబాద్, ఖమ్మం, రాజన్న సిరిసిల్ల, భూపాలపల్లి, ములుగు, మహబూబాబాద్ జిల్లాల నుండి పోలీసు సిబ్బంది, టిఎస్ఎస్‌పి బెటాలియన్ పోలీసు సిబ్బంది బందోబస్తు నిర్వహణకు వినియోగిస్తున్నామని తెలిపారు. నిజామాబాద్ డివిజన్ పరిధిలో హనుమాన్ శోభాయాత్ర సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా శోభాయాత్ర ప్రారంభం నుండి చివరి వరకు దారి పొడవున సిసి కెమెరాలు, డ్రోన్ కెమెరాలు ఏర్పాట్లు, బైనాక్యూలర్‌తో పర్యవేక్షణ, పాత నేరస్తులపై నిఘా పటిష్ట పరచడం జరిగిందని తెలిపారు. అన్ని చోట్ల పటిష్టమైన నిఘా వ్యవస్తను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇతరులకు ఇబ్బందులు కలుగకుండా ప్రతి ఒక్కరు అన్ని రకాల జాగ్రత్తలు వహించాలని, శోభాయాత్ర సందర్భంగా అవసరమైన జాగ్రత్తలు వహించాలని, శోభాయాత్ర ప్రారంభం నుండి ప్రశాంతంగా సాగేందుకు యాత్ర నిర్వాహకులు, భక్తులు యాత్రలో పాల్గొనే ప్రజలు నిబందనల ప్రకారం నడుచుకుంటు పోలీసులకు సహకరించాలన్నారు. ఈ సందర్భంగా 12వ తేదీ ఉదయం 6 గంటల నుండి 13వ తేదీ ఉదయం 6 గంటల వరకు డ్రై డేగా నిర్వహించబడుతుందని కనుక బార్లు, మద్యం దుకాణాలు తెరిచి ఉంచుటకు అనుమతి లేదని తెలిపారు. ఈ సందర్భంగా వాహనాలకు దారి మళ్లించడం జరిగిందని వాహనదారులు గమనించాలని తెలిపారు.

**వాహనదారుల రూట్ల వివరాలు ....**

12వ తేదీ ఉదయం 10 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు ఈ దిగువ చూపబడిన ప్రకారం వాహనాల ట్రాఫిక్ డైవర్షన్ ఉంటుందన్నారు.

హైదరాబాద్, ఆదిలాబాద్, వరంగల్ వెళ్ళే బస్సులు ఆర్‌టిసి బస్టాండ్, జడ్పి టి రోడ్, నిర్మల హృదయ స్కూల్ ముందు నుండి అంబేద్కర్ కాలనీ, దుబ్బ రోడ్డు, గిరిరాజ్ కాలనీ నుండి బైపాస్ రోడ్డు చేరుకోవాలి. బోధన్ నుండి వచ్చి పోయే వాహనాలు అర్సపల్లి రైల్వే గేటు నుండి కొత్త కలెక్టరేట్, కంఠేశ్వర్ బైపాస్, కంఠేశ్వర్ టెంపులు టి జంక్షన్, ఎన్‌టిఆర్ చౌరస్తా, ఆర్‌టిసి బస్టాండ్ చేరుకోవాలన్నారు.

బాన్సువాడ నుండి వచ్చిపోయే వాహనాలు వర్ని చౌరస్తా నుండి పూలాంగ్ సర్కిల్, కోర్టు సర్కిల్, ఎన్‌టిఆర్ చౌరస్తా, రైల్వేస్టేషన్ ఆర్‌టిసి బస్టాండ్ చేరుకోవాలి. నిజామాబాద్ డివిజన్ మొత్తం సిబ్బంది పోలీసు కమిషనర్, అదనపు పోలీసు కమిషనర్లు, ఏసిపిలు, సిఐలు, ఎస్ఐలు, ఏఎస్ఐలు, హెడ్ కానిస్టేబుల్స్, కానిస్టేబుల్స్, మహిళా కానిస్టేబుల్స్, స్పెషల్ పార్టీలు, ఇతర సిబ్బంది దాదాపు 1300 మంది బందోబస్తులో విధులు నిర్వహించడం జరుగుతుందని ప్రకటన ద్వారా వివరించారు.

## సిలిండర్లు తగ్గించాలని సిపిఎం నిరసన..



**ప్రజాపక్షం/దిలావర్‌పూర్ :**కేంద్ర ప్రభుత్వం సిలిండర్ పై 50 రూపాయలు భారం వేయడంతో ప్రజలకు మరింత భారంగా మారిందని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి అవర్గ ముత్యం అన్నారు.నిర్మల్ జిల్లా దిలావర్‌పూర్ మండల కేంద్రంలో శుక్రవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజురోజుకు ధరలు పెంచుతూ కేంద్ర ప్రభుత్వం పేద ప్రజల నడ్డి విరుస్తుందని ఆయన అన్నారు.కార్పొరేట్ శక్తులకు లాభం చేకూర్చేలా బిజెపి ప్రభుత్వం కొమ్ముకాస్తుందని అన్నారు.కేంద్రం పెంచిన సిలిండర్ ధరను వెంటనే తగ్గించాలని డిమాండ్‌చేశారు.ఈ కార్యక్రమంలో ఫయ్యూమ్,రాజు,అబ్బాస్, ముత్యం,పోశెట్టీ తదితరులు కలరు.

## జలవిహార్‌లో మున్నూరుకాపుల సదస్సు

**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ :**ఈనెల 13 అదివారం హైదరాబాద్ లోని జలవిహార్లో ఉదయం 11.00 గంటలకు మున్నురుకావు ప్రతినిధుల సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలంగాణ మూన్నూరుకావు జర్నలిస్ట్ ఫోరం జిల్లా అధ్యోక్షుడు గుమ్ముల అశోక్ తెలిపారు.ఈ సదస్సు పార్టీలకతీతంగా అన్నీ రాజకీయ పార్టీల నాయకులు పార్లమెంట్ సభ్యులు,శాసనసభ సభ్యులు హాజరవుతారని తెలిపారు.మే నెలలో లక్ష మందిలో నిర్వహించే మున్నూరుకావు మహా గర్జన సభ పోస్టర్ విడుదల జేయదం జరుగుతుందని తలిపారు.ఈ సదస్సుకు జిల్లాలోని జర్నలిస్టులు,ప్రజాప్రతినిధులు,మాజీ ప్రతినిధులు,కులసంఘ బాద్యులు,కపులు,కళాకారులు,రచయితలు,అధిక సంఖ్యలో హాజరై జయప్రదదం చేయగలరు..

## జాతీయ స్థాయి ఉత్తమ గ్రామ పంచాయతీగా దేగాం



**ప్రజాపక్షం /ఆర్మూర్ :**ఆలూరు మండలం దేగాం గ్రామ పంచాయతీ జాతీయ స్థాయి ఉత్తమ గ్రామ పంచాయతీగా ఎంపికైంది. గ్రామంలో ఆరోగ్యకరమైన గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య నిర్వహణ, పల్లె ప్రకృతి వనాల నిర్వహణ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రసవాలు, వైకుంఠ ధామం నిర్వహణ తడి పొడి చెత్త సేకరణ, కంపోస్ట్ తయారీలో ఉత్తమ గ్రామపంచాయతీగా ఎంపికైందని గ్రామ పంచాయతీ కార్యదర్శి కూర శ్రీనివాస్ తెలిపారు. కేంద్ర ప్ర భుత్వం విడుదల చేసిన మార్కుల జాబితాలో తెలంగాణలో దేగాం గ్రామం 19వ స్తానంలో చేరింది. తెలంగాణలో ఆలూరు మండలం దేగాం గ్రామం ఉత్తమ గ్రామ పంచాయతీగా ఎంపికైంది. గ్రామపంచాయతీగా ఎంపికవడంతో గ్రామంలో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## పోగొట్టుకున్న పది సెల్‌ఫోన్లు అప్పగింత

**ప్రజాపక్షం /ఆర్మూర్ :**పట్టణ కేంద్రంలో శుక్రవారం ఆర్మూర్ పోలీసు స్టేషన్ పరిధిలో పోగొట్టుకున్న పది సెల్‌ఫోన్‌లను సీఈఐఆర్ సిస్టం ద్వారా పోలీసులు శోధించి బాధితులు పోగొట్టుకున్న పది సెల్‌ఫోన్‌లను స్వాధీనంచేసుకుని వారికి ఎస్‌హెచ్‌వో సత్యనారాయణ అందజేశారు. ఎవరైనా స్మార్ట్ ఫోన్లు పోగొట్టుకున్నట్టయితే తమకు ఫిర్యాదు చేయాలని ఆయన ప్రజలకు సూచించారు.

## బిఆర్ఎస్ రజతోత్సవ సభ

**ప్రజాపక్షం/ పెంచికల్‌పేట్ :**బిఆర్ఎస్ రజతోత్సవ బహిరం సభను విజయవంతం చేయాలని కార్యకర్తలు, అభిమానులు, పెద్ద ఎత్తున హాజరుకావాలని బిఆర్ఎస్ మండల కన్వీనర్ బిట్టి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం పెంచికల్‌పేట్ మండల కేంద్రంలో బిట్టి శ్రీనివాస్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈనెల 27న జరగనున్న ఛలో వరంగల్ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను మండల నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బిట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రజలకు అనేక రంగాల్లో మేలు జరిగిందని, ప్రతీ కార్యకర్త, ప్రతీ అభిమాని ఈ మార్పును గుర్తించాలన్నారు. బిఆర్ఎస్ రజతోత్సవ బహింగ సభను విజయవంతం చేసేందుకు మండల స్థాయిలో సిద్ధంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల నాయకులు , తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు అపార్ గుర్తింపు

నమోదులో నిజామాబాద్ 5వ స్థానం




**ప్రజాపక్షం/ఎడపల్లి:**విద్యార్థులకు అపార్ గుర్తింపు నమోదులో నిజామాబాద్ జిల్లా రాష్ట్రంలో 5వ స్థానంలో నిలిచిందని డిఇఒ తెలిపారు. రాష్ట్రంలోని విద్యార్థుల్లో మొత్తం 62.83శాతం మందికి అపార్ గుర్తింపు నంబర్‌ను జారీ చేయగా మొదటి స్థానంలో జగిత్యాల జిల్లా ఉండగా, 70. 86 శాతంతో నమోదుతో నిజామాబాద్ జిల్లా 5వ స్థానంలో నిలిచిందన్నారు. అపార్ న మోదులో సమస్యలను పరిశీలించి, వాటిని పరిష్కరించి త్వరలోనే మొదటి స్థానంలో నిలుపుతామని డిఇఒఅశోక్ ఈ సందర్భంగా తెలిపారు.

## పోషణ్ పక్వాడ్ కార్యక్రమం

**ప్రజాపక్షం/ఎడపల్లి:**పోషణ్ పక్వాడా పథకంలో భాగంగా మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఎడపల్లి మండలంలోని పోచారం గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ్ పక్షోత్సవాలు నిర్వహించారు. పోషకాహార లోపం వల్ల చిన్నారులకు, గర్భవతులకు, బాలింతలకు కలిగే నష్టాలపై ఐసిడిఎస్ సూపర్ వైజర్ విజయరాణి అవగాహన కల్పించారు. ఈ నెల 8వ తేదిన మొదలై 22వ తేదివరకు పోషణ పక్వాడా కార్యక్రమాలు కొనసాగనున్నాయని అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఏప్రిల్ 8వ తేది నుంచి ఈ పక్షోత్సవాలు 15 రోజుల పాటు కొనసాగుతాయన్నారు. ప్రతి గ్రామంలోని ఇంటింటికి వెళ్లి పోషకాహార లోపం వల్ల కలిగే నష్టాలపై మహిళలకు అవగాహన కల్పించి చైతన్య పర్చడమే ఈ పక్షోత్సవాల ముఖ్య ఉద్దేశమన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు మహిళలు పాల్గొన్నారు.

## యుద్ధ ప్రాతిపదికన విద్యుత్ మరమ్మతులు



**ప్రజాపక్షం/ఎడపల్లి:**నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలంలో గురువారం సాయంత్రం కురిసిన భారీ గాలి వానకు భారీ చెట్లు, విద్యుత్ స్తంబాలు ట్రాన్స్ ఫార్మర్లు నేలకూలాయి. మండలంలోని ఎమ్మెస్సీ ఫారం, మంగళ్పాహాడ్ గ్రామాల్లో స్తంబాలు పడిపోవడంతో గురువారం నుంచి విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. దీంతో విద్యుత్ అధికారులు గురువారం రాత్రి నుంచి యుద్ధ ప్రాతిపదికన మరమ్మత్తుల పనులు ప్రారంభించారు. నూతన స్తంబాలు వేసి విద్యుత్ సరఫరా పునఃరుద్ధరణ పనులు రాత్రి వరకు కొనసాగాయాని విద్యుత్ అధికారులు తెలిపారు.

# పదవ తరగతి మెరిట్ విద్యార్థులకు కాకతీయ సువర్ణావకాశం

575కు పైగా మార్కులు సాధిస్తే ఇంటర్మీడియట్ ఫీజు 100 శాతం రాయితీ

12 వరకు అడ్మిషన్ పొందిన విద్యార్థులకు మాత్రమే




**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి :**కాకతీయ విద్యాసంస్థలు అంటేనే విజయాలకు నిలయం. పాఠశాల విద్యలో అత్యుత్తమ ఫలితాలు సాధించటమే కాకుండా ఇంటర్‌లో రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించి ఇంటర్‌తో పాటు తొలి ప్రయత్నం తోనే జేఏఈఈలో ఏడుగురు విద్యార్థులు అత్యుత్తమ పర్సంటైజ్ సంకీర్త్ 98.83, వేద అక్షర్ 97.18, ఎండి.అనాస్ అలీ 95.03, నికేతన్ 94.68, మేఘన 93.65 నయన్ 93.68, ముదస్సర్ 91.08 సాధించి విద్యార్థుల తల్లిదండ్రుల మన్ననలు పొందింది. గత 35ఏళ్లుగా జిల్లాలో అత్యుత్తమ విద్యాప్రమాణాలు కలిగి విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపిన విషయం అందరికి తెలిసిందే. 202526, 202627 ఇంటర్మీడియట్ విద్యా సంవత్సరానికి గాను పదవ తరగతిలో మెరిట్ మార్కులు సాధించిన విద్యార్థులకు కాకతీయ సువర్ణావకాశం కలిపచింది. కాకతీయ విద్యాసంస్థలు ప్రారంభించి 35 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రతి తరగతిలో ముందుగా అడ్మిషన్ తీసుకున్న ఐదుగురికి రాయితీ అందిస్తున్నామని కాకతీయ ఐఐటి, మెడికల అకాడమీ చైర్‌పర్సన్ సిహెచ్.విజయలక్ష్మి తెలిపారు. విద్యార్థులను ప్రోత్సహించాలనే సదుద్దేశ్యంతో ఇంటర్ మొదటి సంవత్సరం అడ్మిషన్ తీసుకునే డేస్ స్కాలర్ విద్యార్థులకు పదవ తరగతి మార్కుల ఆధారంగా ఫీజులో రాయితీ ఇవ్వాలని నిర్ణయం తీసుకోవటం జరిగిందని తెలిపారు. ఫీజులో రాయితీ ప్రోత్సాహాలు రెండు సంవత్సరాల వరకు వర్తిస్తుందని ఏప్రిల్ 12 వరకు ఈ అవకాశం కల్పించామని జిల్లాలోని విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పూర్తి వివరాలకు 9182029525, 9177556270 లను సంప్రదించాలన్నారు.

**ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం అడ్మిషన్ తీసుకుని డేస్ స్కాలర్ విద్యార్థులకు ఫీజులు ప్రోత్సాహకాలు :** పదవ తరగతిలో 575కు పైగా మార్కులు సాధిస్తే ఇంటర్మీడియట్‌లో 100 శాతం ఫీజులో రాయితీ కల్పించింది. 565 కు పైగా మార్కులకు గాను 75 శాతం 555 కు పైగా మార్కులకు పైగా 60 శాతం, 545 మార్కులకు పైగా 50 శాతం, 535 మార్కులకు పైగా 45 శాతం, 525 మార్కులకు పైగా 40 శాతం 500లకు పైగా మార్కులు సాధిస్తే 30 శాతం డేస్ స్కాలర్ ఫీజులో రాయితీ అందించనున్నారు .

## ఆర్య వైశ్యుల సేవలు ప్రశంసనీయం



**ప్రజాపక్షం/ కాగజ్‌నగర్ :**కాగజ్‌నగర్ పట్టణంలోని రాజీవ్ చౌరస్తాలో గణేష్ బేకరీ ఎదుట శుక్రవారం జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రమును కాగజ్‌నగర్ డిఎస్‌పి రామానుజం ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా డిఎస్‌పి మాట్లాడుతూ ఆర్య వైశ్యుల సేవలు ఎప్పటికి మరువలేనివని కొనియాడారు. వేసవి కాలంలో ప్రజలు త్రాగునీటికి ఇబ్బంది పడతారని, అటువంటి ఇబ్బందిని గుర్తించి జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు ఆర్. నాగేశ్వర్‌రావు జిల్లా ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో దాతల సహకారంతో ప్రజల దాహార్తి తీర్చడానికి చల్లని త్రాగునీటిని అందించడానికి చలివేంద్రం ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయమని అన్నారు. జిల్లా అధ్యక్షుడు నాగేశ్వర్‌రావు మాట్లాడుతూ మారుమూల గ్రామాలలో హెల్త్ క్యాంప్ నిర్వహించాలని డిఎస్‌పిని కోరారు. సానుకూలంగా స్పందించిన డిఎస్‌పి త్వరలో పోలీస్‌ల ఆధ్వర్యంలో హెల్త్ క్యాంపు నిర్వహిస్తామని తెలిపారు. అదే విధంగా ప్రయాని కుల సౌకర్యార్థం రాజీవ్ చౌరస్తాలో బస్సు సెల్టర్ నిర్మాణ వైశ్య సంఘం ఎస్‌బిఐ మేనేజర్ షౌజన్యంతో నిర్మిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు చిలువేరు సత్యనారాయణ, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ కాసం శ్రీనివాస్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ రాచకొండ గిరీష్, జిల్లా ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షుడు పుల్లూరు సతీష్, పట్టణ సంఘం అధ్యక్షుడు కేశెట్టి శంకరయ్య, టౌన్ సిఐ రాజేంద్ర ప్రసాద్, ఎస్‌బిఐ మేనేజర్ సతీష్, వైశ్య సంఘం ఉపాధ్యాక్షుడు అనంతుల సురేష్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పాలిటెక్నిక్ విద్యతో ఉజ్వల భవిష్యత్తు



**ప్రజాపక్షం/మందమర్రి :**మూడు సంవత్సరాల వ్యవధి గల పాలిటెక్నిక్ విద్యతో ఉద్యోగ అవకాశాలు ఎక్కువగా ఉంటాయని అలాగే లెటరల్ ప్రవేశం ద్వారా బిటెక్ రెండవ సంవత్సరంలోకి అడ్మిషన్ పొందవచ్చు అని ఎస్‌సి పాలిటెక్నికల్ ప్రిన్సిపల్ పి. శ్రీనివాస రావు ముఖ్యఅతిథిగా విచ్చేసి పాలిసెట్ ఉచిత బోధన తరగతుల కార్యక్రమంలో వెల్లడించారు. సింగరేణి య ఆజమాన్యం ప్రత్యేకంగా ఈ సంవత్సరం పాలిటెక్నిక్ ఎంట్రెన్స్ రాయబోతున్న విద్యార్థులకు స్థానిక సింగరేణి కాలరీస్ ఉన్నత పాఠశాలలో ఉచిత బోధన తరగతులను నిర్వహిస్తున్న సందర్భంగా పాలిటెక్నిక్ ప్రిన్సిపల్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. జిఎం సివిల్ స్థాయి అధికారి ప్రిన్సిపల్ స్వయంగా ఈ ఉచిత శిక్షణ తరగతులు బోధించడం విద్యార్థులకు మరింత ఉత్సాహాన్ని ఇచ్చిందని పాఠశాల హెడ్మాస్టర్ జయ పురుషోత్తం ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో శిక్షణ ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎస్ఐ రాజవర్ధన్



**ప్రజాపక్షం/జన్నారం :**జన్నారం మండల కేంద్రంలో పద్మశాలీ పట్టణ కమిటి ఆధ్వర్యంలో కూల్ వాటర్‌తో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. చలివేంద్రాన్ని జన్నారం ఎస్ఐ జార వర్ధన్ చేతుల మీదుగా ప్రారంభించడం జరిగిందని పద్మశాలీ సంఘం నాయకులు తెలియజేశారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ మండల ప్రజలు చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. రాబోయే రోజుల్లో సంగం తరపున మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి విజయ్‌కుమార్, ఇఒ రాహుల్, పద్మశాలీ సంఘం పట్టణ అధ్యక్షుడు శెట్టిపల్లి కృష్ణ, ఉపాధ్యాక్షుడు కందుల రమేష్, ప్రధాన కార్యదర్శి, అయ్యోరు శ్రీనివాస్,కోశాదికారి, తదితరులు పాల్గొన్నారు.

## జ్యోతిరావు పూలే జయంతి



**ప్రజాపక్షం/మోర్తాడ్:**నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం మోర్తాడ్ మండల కేంద్రంలో శుక్రవారం ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి ఘనంగా నిర్వహించారు. మోర్తాడ్ మండల కేంద్రంలోని జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాల వేసి మాజీ మంత్రి ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కులం పేరుతో తరతరాలుగా అన్ని రకాలుగా అణిచివేతకు గురైన బడుగు, బలహీన వర్గాల ప్రజలకు ఆత్మస్తైర్యం కల్పించి, వారి హక్కుల కోసం పోరాడి, సాధికారత కల్పనకు కృషి చేసిన మహానీయుడు జ్యోతిరావు పూలే అన్నారు. ఈ కార్యక్రమంలో మోర్తాడ్ మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## హనుమాన్ విగ్రహ ప్రతిష్టాపన

**ప్రజాపక్షం/బోధన్:**బోధన్ పట్టణం శక్కర్ నగర్‌లోని హనుమాన్ వ్యాయామశాల వద్ద హనుమాన్ విగ్రహం ప్రతిష్టాపన మహోత్సవ వేడుకలు వ్యాయామశాల సభ్యులు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. శక్కర్ నగర్‌లోని వ్యాయామశాల ప్రాంగణంలో నూతన హనుమాన్ విగ్రహం ప్రతిష్టించారు. ఈ సందర్భంగా వ్యాయామశాల సభ్యులు మాట్లాడుతూ.. శక్కర్ నగర్‌లో ఇప్పటి వరకు ఎలాంటి హనుమాన్ విగ్రహం లేదని, హనుమాన్ భక్తుల విరాళాలతో ఆంజనేయ స్వామి విగ్రహం ప్రతిష్టించడం గొప్ప శుభ పరిణామమని అన్నారు. ఈ వ్యాయమశాల భవన నిర్మాణం కోసం ఎంపీ నిధులు రూ. 5లక్షలు, విరాళాలు సేకరణ నిధులు కలుపుకొని రూ.22లక్షలతో నూతన వ్యాయమాశాల భవనాన్ని నిర్మించడం జరిగిందన్నారు. వేద పండితులు ఉదయ్ శర్మ మంత్రోచ్చరణల పూజలు, హోమాలు చేసి భవనాన్ని ప్రారంభించారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దిగంబర్ జి ఆర్ఎస్ఎస్ విభాగ్ కార్య నిర్వహకులు , తదితరులు పాల్గొన్నారు.

## కాగజ్‌నగర్‌బస్తీలో ‘చలో అభియాన్’ కార్యక్రమం



**ప్రజాపక్షం/కాగజ్‌నగర్ :**కాగజ్‌నగర్ పట్టణంలో సర్దార్ బస్తీలో గావ్ చలో బస్తీ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. శుక్రవారం బిజెపి మాజీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ ఏప్రిల్ 6వ తేదీన భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా సర్దార్ బస్తిలో కుల పెద్దల ఇండ్లు, అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ 45 సంవత్సరాలు పూర్తి చేసుకుని ప్రజలకు సేవలు అందిస్తూ మన్ననలు పొందుతూ మూడోసారి కేంద్రంలో అధికారంలోకి వచ్చి అత్యుత్తమ సేవలు ప్రజలకు అందిస్తున్న ఏకైక పార్టీ భారతీయ జనతా పార్టీ అని భవిష్యత్తులో తెలంగాణ ప్రజలు బిజెపిని ఆదరిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు కె. శివ కుమార్, బిజెపి సీనియర్ నాయకులు ,మహిళా మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు , సీనియర్ ణాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## వేసవి కాలంలో పిల్లల పట్ల జాగ్రత్తగా ఉండాలి

**ప్రజాపక్షం/ జన్నారం:**వేసవికాలంలో తమ పిల్లల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్తగా ఉండాలని లక్షెట్టిపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ అల్లం నందర్, జన్నారం ఎస్ఐ రాజా వర్ధన్ అన్నారు. వేసవికాలం కావడంతో ప్రస్తుతం పాఠశాలలకు సెలవులు సమీపిస్తుండడంతో పిల్లలు సమీపంలోని గోదావరిలో, వ్యవసాయ బావుల్లో స్నేహితులతో కలిసి ఈతకు వెళ్లి అవాంచనీయ సంఘటనలు జరగకుండా తల్లిదండ్రులు చూసుకోవాలని అన్నారు. అలాగే ఎండలో తిరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. నీడ పట్టున ఉండే ఆటలు ఆడుకునే విధంగా చూసుకోవాలని అన్నారు. వేసవి కాలంలో తమ పిల్లల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్తలు వహించాలని లక్షెట్టిపేట, దండేపల్లి, జన్నారం మండల ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు.

# ఘనంగా మహాత్మ జ్యోతిబా ఫూలే జయంతి



**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి :**పూలే జయంతిని రాష్ట్ర సెలవు దినంగా ప్రకటించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కెంపుల నాగరాజు అన్నారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించి వినాయక్‌నగర్‌లోని విగ్రహానికి పూలమాలలు వేసి ఘనని వాళులర్పించామన్నారు. కార్యక్రమంలో నాగరాజు, రేవంత్, సంజీవయ్య, సురేష్, చతుర్వేదం పాల్గొన్నారు.



**బోధన్‌లో:** బోధన్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద మహాత్మ జ్యోతిబా పూలే 199 జయంతిని బీసీ సంక్షేమ సంఘం బోధన్ నియోజకవర్గం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గం అధ్యక్షులు రవీందర్ యాదవ్ మాట్లాడుతూ.. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం, అణగారిన వర్గాల విద్య, మహిళా విద్య కోసం ఎనలేని కృషి చేసిన మహోన్నత వ్యక్తి జ్యోతిబా పూలే అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు సంతోష్, బహుజన నాయకులు తదితరులున్నారు.



**మోర్తాడ్:**నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండల కేంద్రంలో శుక్రవారం మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా మోర్తాడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముత్యాల రాములు ఆధ్వర్యంలో ఆయన జయంతి వేడుకలను ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా రాములు మాట్లాడుతూ.. అణగారిన వర్గాల ఆశాజ్యోతి జ్యోతిరావు పూలే అని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ మోత్కు భూమన్న, మాజీ ఎంపిపి శివలింగు శ్రీనివాస్ వై.శ్రీ ఏఎంసి డైరెక్టర్లు , మాజీ వక్ఫ్ బోర్డు డైరెక్టర్ నవీద్, మాజీ వక్ఫ్ బోర్డు డైరెక్టర్ నజీర్, యూత్ మండల అధ్యక్షుడు మనోజ్, ఎస్సీ సెల్ మండల ప్రెసిడెంట్ ఆనంద్, మండల వైస్ ప్రెసిడెంట్ దేవేందర్, తదితరులు పాల్గొన్నారు.



**ఎడపల్లి:**సంఘ సంస్కర్త జ్యోతిబా పూలే జయంతి సందర్భంగా ఎడపల్లి మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్, అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో జ్యోతిబాపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అలాగే మండలంలోని ఆయా పాఠశాల్లో పూలే జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా అధికారి ప్రతినిధి డల్లా సురేష్ మాట్లాడుతూ.. సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతి, వారి విద్యాభివృద్ధి కోసం కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్త అని, మానవతావాది, ఓ గొప్ప ఆలోచనాపరుడని, కులాలకు వ్యతిరేకంగా పోరాటం చేశారన్నారు. మహిళల సాధికారత కోసం కృషి చేశారన్నారు.



**బాన్సువాడ :**మహాత్మ జ్యోతిబాపూలే అందరికి ఆదర్శప్రాయుడని, ఆయన ఆశయాలను అనుసరించాల్సిన అవసరం మనందరిపై ఉందని మునిసిపల్ మాజీ వైస్ ఛైర్మన్ షేక్ జుబేర్ అన్నారు. శుక్రవారం బాన్సువాడ పట్టణంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జ్యోతిబా పూలే జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాత్మ జ్యోతిబా పూలే దేశానికి ఎంతో సేవ చేవారని, సమాజంలో బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం ఆయన చేసిన కృషి ఎనలేనిదన్నారు. కార్యక్రమంలో నాయకులు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



**ఖానాపూర్ :**విద్యా వ్యాప్తి ద్వారానే సమాజములో సమానత్వం సాధ్యమవుతుందని ప్రగాఢంగా నమ్మి దానికోసమే తమ జీవితాన్ని ధారపోసిన మహాత్ముడు జ్యోతిబాపూలే.మహాత్మా జ్యోతిబా పూలే జీవితం స్ఫూర్తిదాయకమని మస్కాపూర్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బోనగిరి నరేందర్ రావు అన్నారు.శుక్రవారం పాఠశాలలో జరిగిన జ్యోతిబాపులే జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసిన అనంతరం మాట్లాడుతూ పేదరిక నిర్మూలన సమానత్వ సాధన కోసం ఎన్నో అవమానాలను ఎదుర్కొన్నప్పటికీ మొక్కవోని ధైర్యముతో తాను అనుకున్న లక్ష్యం కోసం నిరంతరం పరితపించారని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



**తానూర్ :**మండల కేంద్రంతో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో గురువారం దళిత సంఘాల ఆధ్వర్యంలో జ్యోతి బాపూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.మండల కేంద్రంలో జ్యోతిబాపూలే జయంతి సందర్భంగా పంచశీల జెండా ఆవిష్కరణ చేసి,పులే చిత్రపటానికి పూలమాలలు వేసి,నివాళులర్పించారు.ఈ సందర్భంగా పవార్ సూర్యకాంత్,పవార్ భీమ్ రావ్,అంబదాస్ మాట్లాడుతూ..సమ సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషించారన్నారు.స్త్రీ పురుష సమానత్వం కోసం జీవితాంతం కృషి చేశారని కొనియాడారు.ఆయన జీవితం ఆదర్శమని,స్ఫూర్తి దాయకమని,తెలిపారు.ఈకార్యక్రమంలోదళిత సంఘాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



**గోదావరిఖని :** గోదావరిఖనిలోని సింగరేణి ఆర్జీ1 ఏరియా జీఎం కార్యాలయంలో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను శుక్రవారం నిర్వహించారు. జనరల్ మేనేజర్ డి.లలిత్‌కుమార్ ఆధ్వర్యంలో అధికారులు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన సేవలను కొనియాడారు. నివాళులర్పించారు. సింగరేణి అన్ని గనులు, విభాగాల్లో పూలే జయంతి వేడుకలు నిర్వహించనట్లు జీఎం తెలిపారు. ఈ కార్యక్రమంలో డీజీఎం పర్సనల్ కిరణ్‌బాబు, బీసీ లైజన్ అధికారి పెరుమాళ్ల శ్రీనివాస్, గుర్తింపు యూనియన్ నాయకులు రంగు శ్రీనివాస్, ఎస్‌వోటూ జీఎం గోపాల్‌సింగ్, అధికారులు వరప్రసాద్ మల్లేష్, వెంకటేశ్వర్‌రావు, అంజనేయప్రసాద్, కుమారస్వామి, ధనలక్ష్మి బాయి, మోహన్‌రావు, జితేందర్‌సింగ్, వీరారెడ్డి, సాంబశివరావు, బీమా, సీనియర్ పీవో హనుమంతరావు, పీఓఏ వూట్ల దేవాచారిలు పాల్గొన్నారు.

## మజ్జిగ పంపిణీ వాహనం ప్రారంభం




**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:** చిన్న హనుమాన్ జయంతి సందర్భంగా భక్తుల కోసం వి ఎన్ఆర్ ఫౌండేషన్, అల్ఫోర్స్ విద్యాసంస్థల వా రి ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ వాహనాన్ని చై ర్మన్, వ్యవస్థాపకుడు వి.నరేందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ చిన్న హనుమాన్ జయంతి ఉత్సవం చాలా విశిష్టమైనదని, స్వామివారి నామాన్ని జపించిన వారికి అన్ని శుభాలే కలుగుతాయన్నారు. కరీంనగర్‌లోని కొత్తపల్లిలోని రామాలయం ఆవరణలో హనుమాన్ దేవాలయం వద్ద కొండగట్టులో వైభవంగా నిర్వహింపబడే హనుమాన్ జయంతి సందర్భంగా విచ్చేసే భక్తులకు మజ్జిగ పంపిణీ చేసే వాహనాన్ని వేదమంత్రాలతో ఘనంగా ప్రారంభించి ప్రజలందరికీ చిన్న హనుమాన్ జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు. అంతకుము ందు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహిం చి ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ప్రా ర్థించానని చెప్పారు. కార్యక్రమంలో విఎన్ఆర్ ఫౌండేషన్ సభ్యులు, దీక్షాపరులు, అభిమానులు పాల్గొన్నారు.

## శ్రీ గుండు ఆంజనేయ స్వామిని దర్శించుకున్న ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**ప్రజాపక్షం/గొల్లపల్లి :** జగిత్యాల జిల్లాలోని గొల్లపల్లి మండలం రాఘవపట్నం గ్రామంలో శ్రీ గుండు ఆంజనేయ స్వామి దేవాలయాన్ని శుక్రవారం ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్ సందర్శించి స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు కమిటీ సభ్యులు స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేసి శాలువాతో సన్మానించారు . అనంతరం భక్తుల సౌకర్యార్థం దేవాలయ ఆవరణలో సుమారు పది లక్షల వ్యయంతో నిర్మించనున్న షెడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి, ఏఎంసి వైస్ చైర్మన్ పురపాటి రాజిరెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ ఊట్కూరి అశోక్ రెడ్డి ,మాజీ సర్పంచ్ లు చిర్ర గంగాధర్, రెవెళ్ల సత్యానారాయణ,తిరుపతి రెడ్డి, పురం శెట్టి వెంకటేష్,అరవింద్ గౌడ్, రమేష్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు హనుమాన్ దీక్షపరులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వేతనాల ఆ‘వేదన’

**ప్రజాపక్షం / చందుర్తి :** ఉపాధి హామీ పథకం లో కీలక పాత్ర పోషిస్తున్న క్షేత్ర స్థాయి సహాయకులు సమయానికి వేతనాలు అందక ఆవేదన చెందుతున్నారు.గత 3 నెలలుగా జీతాలు రాకపోవడంతో కుటుంబపోషణలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఫీల్డ్ అసిస్టెంట్ల జిల్లా అధ్యక్షుడు నేదూరి మధు అన్నారు. ఉపాధి హామీ పథకం లో జిల్లా వ్యాప్తంగా క్షేత్ర స్థాయి సహాయకులుగా పని చేస్తున్న 153 మంది అప్పులు చేసి కుటుంబ పోషణ సాగిస్తున్నారని మనోవేదన చెందారు. ఉద్యోగులకు ప్రతి నెల ఒకటో తారీఖున జీతాలు అందిస్తున్నామని ప్రభుత్వ పెద్దలు చెబుతున్న క్షేత్ర స్థాయి లో పరిస్థితులు మాత్రం అందుకు భిన్నంగా ఉన్నాయన్నారు. ఎన్నో హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం తమ ఆశలు అడియాశలు చేసిందన్నారు. ఇంకా కొన్ని రోజులు పరిస్థితి ఇలానే ఉంటే అప్పులు కూడా పుట్టక కుటుంబాలతో సహా రోడ్డున పడతామన్నారు. పలుమార్లు అధికారులను , ప్రభుత్వ పెద్దలను కలిసి తమ గోడు వెళ్లబోసుకున్న ఫలితం శూన్యం అని అన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం జీతాలు అందజేసి తమను తమ కుటుంబాలను ఆదుకోవాలని కోరారు.

## జాతీయస్థాయిలో కాంగ్రెస్ ‘జై సంవిధానం’



**ప్రజాపక్షం/రామగుండం :** కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జాతీయస్థాయిలో చేపట్టిన జై బాపు, జై భీమ్, జై సంవిధానం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ రామగుండం పట్టణ అధ్యక్షుడు ఈదునూరి హరిప్రసాద్ పార్టీ శ్రేణులను కోరారు. శుక్రవారం రామగుండంలో జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రాజ్యాంగాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపైన ఉందన్నారు. దేశ ప్రజలను మేలు కోల్పేందుకు కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ జైసంవిధానం పేరుతో జాతీయస్థాయిలో కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఈసంపల్లి అంజుల్, మహ్మద్ ఉస్మాన్ షరీఫ్, బొద్దుల శంకర్, సిరిశెట్టి సతీష్‌గౌడ్, ఎండి.అప్సర్, సాధు రమేష్, ఎండి.యాసిన్, బందారపు బుగ్గరాములు గౌడ్, ఓదెల రాజమౌళి, సుధగోని సతీష్‌గౌడ్, సూర తార, ఎండి.జబ్బార్, ఈదునూరి వెంకటస్వామి, కునారపు ప్రేమ్‌కుమార్, ఎండి. ముక్తార్‌లు పాల్గొన్నారు.